ఆదివారం
ప్రజాశక్తి
ఫిబ్రవరి 2, 2003

వరల్డ్‌కప్ ఫీవర్

హ్యాపీ బర్త్

(2-2-2003 నుండి 8-2-2003 వరకు)

దానిష్
3సం॥, ఫిబ్రవరి.2000
పాతిమ-ఫద్దీన్
మహబూబ్‌నగర్



మాస్టర్‌రజన్స్
5సం॥, ఫిబవరి-1998
నసిరిన్‌పాతిమ-ఎం.ఎ. సాలం
మహబూబ్‌నగర్

జి.వరుణ్
3సం॥, 3. 2. 2000
మేఘమాల- రాంచందర్
వినాయక్‌నగర్- మల్కాజ్‌గిరి



ఎం.ఎ. షానవాజ్
2సం॥, 3.2.2001
రుబినా యాస్మిన్-ఎం.ఎ. రహీం
మోమిన్‌పేట-రంగారెడ్డి

ఆర్.విశాల్
3సం॥, ఫిబ్రవరి.2000
రేగినా- వాసు
మల్‌కాజ్‌గిరి-హైదరాబాద్

పి.సూర్యపద్మిని
9సం॥, ఫిబ్రవరి.1994
సుబ్బలక్ష్మి-దొరయ్యనాయుడు
కొత్తపేట- తూ॥గో॥



ఎన్. భరత్
6సం॥, ఫిబ్రవరి .1997
విజయలక్ష్మి-శ్రీరాములు
చేవెళ్ల- రంగారెడ్డి

దినేష్
5సం॥,3.2.1998
రాధ- రవి
నడవలూరు-చిత్తూరు



శృతిక
1సం॥, 4.2.2002
జ్యోతి-వెంకటేశం
చారకొండ-మహబూబ్‌నగర్

కె.శిల్ప
7సం॥, 6.2.1996
మాధవి- భిక్షపతిగౌడ్
కల్వకుర్తి-మహబూబ్‌నగర్

గాజుల అకీల
8సం॥, 8.2.1995
స్వర్ణలత- ప్రవీణ్‌కుమార్
నర్సపూర్-మెదక్

అనమర్లపూడి భావన
1సం॥, 8. 2. 2002
రమ- శేషగిరి
విశాఖపట్నం

అక్షిత భట్
3సం॥, 8. 2. 2000
వీణ-రాఘవేంద్రభట్
బూరన్‌గూడ - మెదక్

రేణు
తిరుమల- నర్సింలు
ధన్‌వాడ- మహబూబ్‌నగర్

చికాకు, ప్రశాంతత కోల్పోవడం, నోటి నుండి దుర్వాసన, దవడ మూసి తెరవ లేని పరిస్థితి ఏర్పడుతుంది. దవడ కదలలేని పరిస్థితి ఏర్పడి, నోరు మూసుకుపోవడాన్ని 'ట్రిస్‌మస్' అంటారు. తర్వాత క్రమంగా దవడ, బుగ్గవాయడం, సంబంధిత 'లింపుగ్రంథులు' వాచి నొప్పి పెట్టడం జరుగుతుంది. తద్వారా నీరసం, జ్వరం వచ్చి మరిన్ని ఇబ్బందులు మొదలవుతాయి. ఈ స్థాయిలో అశ్రద్ధ జరిగితే, మింగడం ఇబ్బంది కావడమే గాక, 'పెరిటాన్సిలార్ అబ్సెస్', 'సెల్యులైటిస్', 'లుడ్‌వింగ్‌యాంజయినా' వంటి ప్రాణాంతక సమస్యలు ఉద్భవించవచ్చు.

చికిత్స :

ప్రాథమిక దశల్లోనే చికిత్స చేయించుకోవడం వల్ల డబ్బు, శ్రమ ఆదా అవుతాయి. జ్ఞానదంతం వంటి దంతాలు నొప్పి కలిగిస్తున్నప్పుడు బాధ నివారణ కోసం మందుల దుకాణాల మీద ఆధారపడక, దంతవైద్యులను సంప్రదించడం మంచిది. తాత్కాలిక బాధా నివారణగాని, సత్వర బాధా నివారణ గాని, శాశ్వత చికిత్స కాబోదన్న విషయం గుర్తించాలి.

అవసరమైతే, మూత్ర పరీక్ష, రక్త పరీక్ష, ఎక్స్‌రే పరీక్ష జరిపించుకున్న తరువాత, వైద్యుల సలహా మేరకు జ్ఞానదంతాలను తీయించుకోవడమే మంచిది. చివరి దంతాలు



ఆహార పదార్థాలను నమిలే విషయంలో ఉపయోగపడవు. చూడటానికి కనపడవు. అందుచేత ఈ పళ్ళను తీయించుకోవడం వల్ల ఎలాంటి ఇతర ఇబ్బందులు దరిచేరవు.

దవడ మూసుకుపోయే పరిస్థితులు ఏర్పడినప్పుడు చికిత్స క్లిష్టతరమవుతుంది. అందుచేత ఆ పరిస్థితి రాకుండా జాగ్రత్త పడాలి.

ఆరు నెలలకొకసారి, సంవత్సరానికొకసారి తప్పనిసరి దంతవైద్య పరీక్షలు దంత సమస్యలకు దూరంగా ఉంచుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ◆

టి.బి. ని పూర్తిగా నయం చేయవచ్చు

"సకాలంలో గుర్తించి, చికిత్స చేసినచో టిబి వ్యాధిని సంపూర్ణంగా నయం చేయవచ్చును'

"టిబి" (క్షయ వ్యాధి) ఒక అంటువ్యాధి. ఇది బ్యాక్టీరియా వలన కలుగుతుంది. ఇది ముఖ్యంగా ఊపిరితిత్తులకు వస్తుంది.

ప్రపంచ జనాభాలో మూడవ వంతు అనగా 190కోట్ల మందిలో టి.బి. క్రిములు వున్నాయి. ప్రపంచం లోని ప్రతి 5మంది టి.బి.రోగులలో ఇద్దరు మనదేశానికి చెందినవారు. ప్రస్తుతం మనదేశంలో సుమారు 2కోట్లమంది టిబి వ్యాధితో బాధపడు తున్నారు. మనదేశంలో ప్రతి నిముషా నికి ఒకరు, రోజుకు వెయ్యిమంది మరియూ సంవత్సరానికి 5లక్షల మంది టిబి జబ్బుతో చనిపోతున్నారు.

వ్యాధి వ్యాపించే విధానం

టిబి రోగులు దగ్గినపుడు, మాట్లాడినపుడు క్రిములు గాలిద్వారా మరొకరికి సోకును. చికిత్స లేకుండా వున్న ఒక టిబి రోగి ఒక సంవత్సర కాలములో 10 నుండి 15మందికి ఈ వ్యాధిని సంక్రమింపచేయును.

టిబి వ్యాధి లక్షణాలు

మూడు వారములకన్నా ఎక్కువ కాలము దగ్గు మరియూ కఫము పడుట, అప్పుడప్పుడు దగ్గితే రక్తము పడుట, జ్వరము, చెమటలు పట్టుట, ఛాతిలోనొప్పి, ఆకలి మందగిం చుట, బరువు తగ్గిపోవుట మరియూ ఆరోగ్యం సరిగా లేదనే భావన మొదలగునవి టిబి వ్యాధి లక్షణాలు.

టిబి వ్యాధి నిర్థారణ

టిబి వ్యాధిని ఉమ్మిపరీక్ష, ఛాతి ఎక్స్‌రే మరియూ టీకా పరీక్ష (5 సంవత్సరములలోపు పిల్లలకు మాత్రమే)ల ద్వారా నిర్థారించబడును.

టిబి వ్యాధి చికిత్స

టిబి వ్యాధి చికిత్సకు పూర్తి కాలము ఆసుపత్రిలో వుండనవసరం లేదు. ఈ రోగానికి చికిత్స చేయడానికి అనేక రకాలైన మందులను సుదీర్ఘకాలం ఉపయోగించాలి. చికిత్సకు ప్రతీ ఒక్క మందు చాలాముఖ్యం. వైద్యులు సలహా ఇచ్చినప్పుడు మాత్రమే చికిత్సను ఆపవచ్చు. ఒకవేళ ఈ మందులను సరిఅయిన విధంగా తీసుకోని ఎడల, "మందులకు లొంగని క్షయ" (MDR-TB)వచ్చే అవకాశం వుంటుంది. దీనిని నయం చేయుటకు సుమారు 2లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. ఒకవేళ అంతఖర్చు పెట్టినప్పటికీ కేవలం 50శాతం మందిలో మాత్రమే వ్యాధి నయమవుతుంది.

టిబి వ్యాధి నివారణ

సమాజంలో టిబి వ్యాధి వ్యాపించ కుండా, మనతోటివారిని రక్షించడానికి..

★ చిన్న పిల్లలకు 'బిసిజి' వ్యాక్సిన్ వేయించండి
★ మీరు దగ్గినపుడు, ఉమ్మినపుడు లేదా వేరెవరైనా దగ్గుతున్నప్పుడు మీ ముఖాన్ని చేతిరుమాలుతో కప్పుకొనండి.
★ బహిరంగ ప్రదేశాలలో ఉమ్మవద్దు
★ బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకొనండి
★ ఆరోగ్యకరమైన జీవన పద్ధతులను పాటించండి. ధూమపానం, మద్యపానాలకు స్వస్తిపలకండి.
★ వైద్యులు నిర్ధారించిన మందు లను పూర్తికాలం వాడండి.

క్షయవ్యాధి ప్రాచీనకాలం నుండి మానవాళికి వున్న ఒక ప్రధాన శత్రువు. దీనిమీద సమిష్టి పోరాటం జరుపుదాం. మాకు చేయూతనివ్వండి

అంపశయ్య నవీన్

ఈ మధ్య ఇక్కడ జరిగిన ఓ సాహిత్య సమావేశానికి హాజరయ్యాను. ఆ సభలో ప్రముఖ కవి, జ్ఞానపీఠ్ అవార్డ్ గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి గారు ఉపన్యసిస్తున్నారు. ముందు వరుసలోనే కూర్చున్న ఓ శ్రోత జేబులో ఉన్న సెల్‌ఫోన్ అదేపనిగా మోగటం మొదలెట్టింది. సి.నారాయణరెడ్డి ఉపన్యాసాన్ని శ్రద్ధగా వింటున్న శ్రోతలందరూ సెల్‌ఫోన్ మోగుతున్న దిశగా చూశారు.

డాక్టర్& సి.నారాయణరెడ్డి వెంటనే తన ఉపన్యాసాన్ని ఆపేసి సెల్‌ఫోన్‌లో మాట్లాడుతున్న శ్రోతవైపు చూశాడు. "మీరు వెంటనే మీ సెల్‌ఫోన్ ఆఫ్ చేస్తారా?" అన్నాడు నారాయణరెడ్డి. ఆ శ్రోత కొంచెం కంగారు పడి, వెంటనే సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూనే సభ



జరుగుతున్న హాల్లోంచి లేచి బయటకెళ్ళిపోయాడు.

నారాయణరెడ్డిగారు ఆ సభను నిర్వహిస్తున్న ఆర్గనైజర్స్ వైపు తిరిగి 'సభలోకి సెల్‌ఫోన్స్‌తో వస్తున్న వాళ్ళను అనుమతించకూడదు' అన్నాడు.

'ఆ విషయం అందరికీ చెప్పాం సార్. హాలు ముందు ఓ నోటీసు కూడా పెట్టాం... అయినా...' ఆ నిర్వాహకుడు పూర్తి చెయ్యకుండానే సభలో మరో సెల్‌ఫోన్ మోగింది. ఆ వ్యక్తి వెంటనే లేచి బయటకు వెళ్ళిపోయాడు.

"ఇలాంటి సాహిత్య సమావేశాల్లోకి సెల్‌ఫోన్స్ తీసుకురాకూడదు. పోనీయ్, తీసుకొచ్చారే అనుకోండి. వాటిని స్విచాఫ్ చేసి ఉంచడం కనీస మర్యాద. వాటిని ఆన్ చేసి ఉంచడం, అవి మోగగానే సభలో ఉన్నామన్న విషయాన్ని పూర్తిగా పట్టించుకోకుండా ఇంట్లో ఉన్నట్టుగా భావించి వాటిల్లో మాట్లాడటం సంస్కారం అనిపించుకోదు. ఈ విషయాన్ని నేను ఎన్నోచోట్ల చెబుతూనే ఉన్నాను.. అయినా సెల్‌ఫోన్ యూజర్స్‌లో మార్పు లేదు" అంటూ ఆయన "ఇందాక నేను మాట్లాడుతున్న విషయమేమిటో మరచిపోయాను. ఆలింక్ కాస్తా తెగిపోయింది. చూశారా? సెల్‌ఫోన్ మోత ఎంత డిస్టర్బ్ చేసిందో..." అన్నాడు.

"మీరు జానపద సాహిత్యాన్ని గూర్చి మాట్లాడుతున్నారు సార్!" అంటూ ఓ శ్రోత చెప్పగానే "అవును కదా..." అంటూ నారాయణరెడ్డి గారు తెగిపోయిన తన ఉపన్యాసాన్ని అతికించుకొని మళ్ళీ యథావిధిగా మాట్లాడటం సాగించాడు.

ఇవ్వాళ్ళ ఎక్కడ చూసినా సెల్‌పోన్‌స్సే సెల్‌ఫోన్స్. అది సినిమా హాల్ కావొచ్చు. రైల్వే కంపార్ట్‌మెంట్ కావొచ్చు. ఆర్టీసీ బస్సే కావొచ్చు... వివాహ వేదికే కావొచ్చు.. మూత్రశాల కావొచ్చు... కారును డ్రైవ్ చేసుకుంటూ వెళ్తున్న వాళ్ళు ఓ చేత్తో డ్రైవ్ చేస్తూ, మరో చేత్తో సెల్‌ఫోన్‌ను చెవిదగ్గర పెట్టుకొని మాట్లాడుతుంటారు. స్కూటర్ల మీద, మోటారు సైకిళ్ళ మీద వెళ్తున్న వాళ్ళు కూడా ఓ చేత్తో డ్రైవ్ చేస్తూ, ఓ చేత్తో సెల్‌ఫోన్‌ను చెవిదగ్గర పెట్టుకొని వేగంగా వెళ్తూనే ఫోన్లో కబుర్లు చెప్పుకుంటుంటారు. 'వాళ్ళను చూస్తోంటే మనకు భయమేస్తుంటుంది – వీళ్ళకెక్కడ ఏ క్షణంలో యాక్సిడెంటవుతుందోనని" అని నా మిత్రుడు రామారెడ్డితో చెబితే 'సెల్‌ఫోన్ యూజర్ల సంఖ్య ఇంకా పెరిగిపోతుంది సార్!" అన్నాడాయన.

'ఎందుకు?' అడిగాను నేను.

"మీరు మొన్న టీవీలో చూళ్ళేదాసార్! సెల్‌ఫోన్ రేట్లని బాగా తగ్గించేశారు. సెల్ టు సెల్‌ఫోన్ చేసుకుంటే ఫ్రీ అట. అలాగే రాత్రి పదింటి తర్వాత సెల్ నుండి ల్యాండ్‌ఫోన్‌కు చేసినా ఫ్రీయ్యేనట.... సెల్ నుండి చేసే లాంగ్ డిస్టెన్స్ కాల్స్ ఛార్జ్ కూడా బాగా తగ్గించారు.... కొత్తగా సెల్‌ఫోన్ రంగంలోకి దిగిన ప్రభుత్వ సంస్థ భారత్ సంచార్ నిగమ్ వారు కూడా, తాము సమకూర్చబోయే సెల్‌ఫోన్ రేట్స్‌ని బాగా తగ్గించారు!! అన్నాడు రామారెడ్డి

'సెల్‌ఫోన్ రేట్స్ ఇంతగా తగ్గిపోవడానికి కారణమేమిటంటారు"

"ఇప్పుడు సెల్‌ఫోన్ రంగంలోకి చాలా పెద్ద కంపెనీలు ప్రవేశించాయి.... టాటా కంపెనీ.. రిలయన్స్ కంపెనీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలతో బాటు 'హచ్' 'ఐడియా' లాంటి ఇంకెన్నో కంపెనీలు చాలా అగ్రెసివ్‌గా సెల్‌ఫోన్ రంగంలోకి ప్రవేశించాయి. బడా కాపి కంపెనీల మధ్య ఒకడి తలను ఒకడు కోసేసుకొని, ఒక్క ఇద్దరో మాత్రమే మార్కెట్‌లో నిలిచిపోవాలనే పోటీతత్వం బాగా ఉంటుంది. ఈ పోటీతత్వం కారణంగానే వినియోగదారులను ఆకర్షించడం కోసం ఈ కాపిటలిస్టులు వాళ్ళు సప్లై చేసే విలాస వస్తువుల ధరల్నీ, సేవల ధరల్నీ తగ్గిస్తుంటారు. ఇప్పుడు మన దేశంలో ఇదే జరుగుతున్నది ఒకప్పుడు... అంటే జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ రాజ్యమేలుతున్న కాలంలో కొంతవరకైనా కాపిటలిస్టులకు, కాపిటలిస్టు విధానాలకు కళ్ళెం వెయ్యగలిగారు. అప్పుడు మిశ్రమ ఆర్థిక విధానం అమల్లో ఉండేది. ఆ రోజుల్లో ప్రభుత్వ రంగంలో ఎన్నో భారీ పరిశ్రమల్ని స్థాపించారు. ఇప్పటి పాలకులు మిశ్రమ ఆర్థిక విధానాన్ని తుంగలో తొక్కేశారు. సోషలిజాన్ని భూస్థాపితం చేశారు. గ్లోబలైజేషన్, లిబరలైజేషన్ లాంటి ముద్దుపేర్లతో కాపిటలిజానికి గేట్లు తెరిచారు. దాంతో ప్రపంచంలోని సంపన్న దేశాల్లో ఉన్న బహుళజాతి సంస్థలన్నీ భారతదేశంలోకొచ్చేస్తున్నాయి. ఇక్కడ వందకోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారు.. ఈ జనాభాలో రోజురోజుకు మధ్యతరగతి వాళ్ళ సంఖ్య పెరిగిపోతున్నది. మధ్యతరగతి వాళ్ళెప్పుడూ ఉన్నత వర్గాల వాళ్ళ జీవన విధానాన్ని అనుకరించడానికి ప్రయత్నిస్తుంటారు. విలాస వస్తువుల వైపు వాళ్ళు చాలా సులభంగా ఆకర్షితులవుతుంటారు. అవి కాస్త తక్కువ ధరకు లభిస్తున్నాయనగానే వాటిని కొనుక్కోవడానికి తయారవుతారు. ఇట్లా భారతదేశం విలాస వస్తువులకు చాలా విస్తృతమైన మార్కెట్‌ను సమకూర్చబోతున్నది. అందుకే ఇవ్వాళ్ళ మన దేశంలో ఒకప్పుడు ఉన్నత వర్గాలకు మాత్రమే పరిమితమైన మోటారు కార్లు, రిఫ్రిజిరేటర్లు, కలర్ టీవీలు, పర్సనల్ కంప్యూటర్లు, సీడీ ప్లేయర్స్, వాషింగ్ మెషీన్స్, ఖరీదైన పెర్‌ఫ్యూమ్స్, కాస్మోటిక్స్, సెల్‌ఫోన్స్ లాంటివి మధ్యతరగతి వాళ్ళ ఇళ్ళల్లోకి కూడా విరివిగా ప్రవేశిస్తున్నాయి. వీటి ధరల్ని తగ్గించామని, ఇవన్నీ సామాన్య మానవులకు అందుబాటులోకొచ్చాయని, వీటిని సప్లయ్ చేసే కార్పొరేట్ కంపెనీల వాళ్ళు టీవీల్లోనూ, న్యూస్‌పేపర్లలోనూ అడ్వర్టయిజ్‌మెంట్లు గుప్పించేస్తున్నారు. దాంతో మధ్యతరగతి వర్గాల వాళ్ళు వాటి అవసరం ఉన్నా, లేకపోయినా ఆ వస్తువుల్నీ కొనేస్తున్నారు. సెల్‌ఫోన్ల విషయంలో కూడా ఇదే జరుగుతోంది. ఇవ్వాళ్ళ ఎక్కడ చూసినా లాండ్‌ఫోన్స్ ఉన్నాయి కదా.. అత్యవసరమనుకుంటే ఎక్కడినుంచైనా మనం ఎవరికైనా ఫోన్ చెయ్యొచ్చు... అలాంటప్పుడు ఇన్ని సెల్‌ఫోన్స్ ఎందుకు? ఎంతో ఇంపార్టెంట్ మనుషులకు తప్ప అందరికీ సెల్‌ఫోన్స్ అవసరం లేదు. కానీ ఇవ్వాళ్ళ ఎవరిజేబులో చూసినా లేక ఎవరి నడుమును చూసినా సెల్‌ఫన్స్ కనిపిస్తున్నాయి. పబ్లిక్ ప్లేసెస్‌లోనూ, సభలూ, సమావేశాల్లోనూ సెల్‌ఫోన్స్ మోగుతూనే ఉన్నాయి. ఎంతోమందిని డిస్టర్బ్ చేస్తూనే ఉన్నాయి. వాటిని ఎంత పేదవాడైనా కొనుక్కోగలడనే అభిప్రాయాన్ని కల్గించేలా వాటి రేట్స్‌ని తగ్గిస్తున్నారు. అదే లాండ్‌ఫోన్స్... అంటే ఇళ్ళల్లో మనం కేబుల్స్ ద్వారా వాడే ఫోన్స్ రేట్స్‌నేమో మొన్ననే విపరీతంగా పెంచేస్తున్నట్లు టెలిఫోన్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) వారు ప్రకటించారు. సెల్‌ఫోన్ రేట్స్‌నేమో విపరీతంగా తగ్గించెయ్యడం... లాండ్ ఫోన్స్ రేట్స్‌నేమో విపరీతంగా పెంచెయ్యడం.. ఎంత అన్యాయం! ఇవ్వాళ్ళ కింది మధ్యతరగతి వాళ్ళు, పేదవాళ్ళు లాండ్‌ఫోన్స్ మీద ఆధారపడుతున్నారు. బాగా డబ్బున్న వాళ్ళు, పెద్ద పెద్ద ఉద్యోగాలు చేస్తున్న వాళ్ళు సెల్‌ఫోన్స్ వాడుతున్నారు. కాకుల్ని కొట్టి గద్దలకు వెయ్యడం అంటే ఇదే" అన్నాడు రామారెడ్డి ఆవేశంగా. ◆

...పూలున్నాయి?

...మ్మలో ఓ పాప పూలగుత్తి పట్టుకుని వుందికదా. ...రుడు మిమ్మల్ని ఆట పట్టించడానికి పూలను పూల ... కాకుండా అక్కడక్కడ వేశాడు. మొత్తం ఎన్ని ...న్నాయో లెక్కించండి!

దేన్ని గుర్తు పెట్టుకోవాలి?

ఓ వ్యక్తికి నసీరుద్దీన్ చాలా తెలివైనవాడని తెలుస్తుంది. అప్పటినుంచి నసీరుద్దీన్‌ని చూడాలని ఎంతగానో అనుకుంటుంటాడు. ఓసారి ఏదైతే అదైందని ప్రయాణమవుతాడు. చాలా దూరం నడిచి నసీరుద్దీన్ దగ్గరకు వెళతాడు. వెళ్లంగానే 'ఏమండీ! నాకు ఎప్పటినుంచో ఓ సందేహం వుందండీ. దానివల్ల నేను కడుపారా తినలేకపోతున్నాను. కంటినిండా నిద్రపోలేకపోతున్నాను. అసలు జీవితంమీదే విరక్తికలుగుతోంది. ఇంతకీ నా సందేహం ఏంటంటే... మనం జీవితంలో దేన్ని గుర్తు పెట్టుకోవాలి? దేన్ని మరచిపోవాలి? మీరే చెప్పాలి' అని అడుగుతాడు. దానికి నసీరుద్దీన్ కొద్దిగా ఆలోచించి 'నీకు యెవరన్నా యేదన్నా చేస్తే దాన్ని ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకో. అదే నువ్వు యెవరికన్నా యేమన్నా చేస్తే దాన్ని వెంటనే మర్చిపో అని చెప్పాడు.

కలం స్నేహం

...పేరు: అంగా జ్యోతిర్మయి
వయసు : 10 సం॥
చదువు : 6వ తరగతి
...బీలు : పత్రికలు, పుస్తకాలు
...ఆటలు ఆడడం, డ్రాయింగ్ చేయడం
...చిరునామా : అంగా జ్యోతిర్మయి, డాటరాఫ్ అంగా ..., ఇంటినెం: 3-2-18, టన్నెల్‌రోడ్, సితార సెంటర్, విద్యాధరపురం, విజయవాడ.

పేరు: నాగవేణి,
వయసు : 12 సం॥
చదువు :8వ తరగతి,
...: కథలు రాయడం, పాటలు రాయడం, పుస్తకాలు చదవడం, ఆటలు ఆడడం, టీవీ చూడడం.
...నామా : నాగవేణి, డాటరాఫ్ రాజు శ్రీనివాసులు రెడ్డి, రాహుల్ స్కూల్ , చీరాల, ప్రకాశం.

పదాల పదనిసలు

షా	?
ప్లా	
కో	
ఘా	
స్పో	

ఒక్క
అక్షరం
కలపండి

గతవారం
జవాబులు

ఎవ	రెస్ట
అ	
ఫా	
క్లవ	

గీతల్లో ఏముంది?



హాయ్...

ఇక్కడ కొన్ని గీతలున్నాయికదా. ఆ గీతల్లో ఓ మంచి వాక్యం వుంది. అదేంటో తెలియాలంటే పుస్తకాన్ని ఏటవాలుగా పెట్టుకుని ఒక్క కన్నుతో మాత్రమే చూడండి. ఓ చక్కటి వాక్యం కనిపిస్తుంది. తెలిస్తే ఓకే. తెలీకపోతే....చెప్తా. 'ప్లీజ్! త్వరగా చెప్పరూ' అంటారా. అబ్బ ఆశ.. దోశ... అప్పడం...వడ... వచ్చే వారం చెప్తా...

మేజిక్! మేజిక్!!

రుక్మిణి

"బావో.... వాండ్లను సగానికి ఒప్పించే సరికి నా దుంపతెగింది. ఇదుగో-అగ్రిమెంటు ఫారాలు కూడా దెచ్చిన... సంతకాలు గిలికినావంటే - రేపు బ్యాంకు డ్రాఫ్టు దీసి పారేస్తే ఖతం!" సోమయ్య ఫారాలను పచ్చబాబు కందించాడు.

పచ్చబాబుగారు విశాలంగా - వికటంగా నవ్వాడు. కాగితాలందుకుని సంతకాలు పరపరా గిలికి సోమయ్య కందించాడు. 'సరెగాని.. క్యాషురెడీ.. కట్టి వాళ్ళ కిచ్చెయ్" అనగానే సోమయ్య ఎన్నో అడగబోయి తమాయించుకున్నాడు. అయితే కళ్ళతోనూ రెండు చేతుల వేళ్ళతోనూ సై.. సైలు చేయడం... పచ్చబాబు తలకిందికీ మీదికీ అడ్డంగానూ వూపడం అక్కడే గుమ్మానికి ఆనుకుని నిలబడ్డ ఆయన భార్యగారికి ఎంత మాత్రం అర్థంగాక చోద్యంగా మిర్రిమిర్రి చూస్తూ పోయింది. భర్తగారు విలాసంగా నవ్వడం ఆవిడకు విడ్డూరమనిపించింది. చిర్రెత్తుకొచ్చినట్లయింది.

"ఈ సైసైలు.. మూగసైగలేందండీ బాబూ.. మళ్ళా 'క్యాషూ' అంటున్నారు - ఏంటో ఎలక్సన్లపుడే వచ్చిపడలేదుగదా...!"

పచ్చబాబు మూడోసారి విలాసంగా మందహాసం చేశాడు.

"ఆడమేళం... బుర్ర తక్కువ... ఓసి ఎడ్డిమొహవా... మొత్తానికి మొత్తం మన మూడు మండలాల కరంటు కొని పారేసిన! బర్రెలు... గొర్రెలు కావు.. కొత్త బిజినెస్! ఆ ప్రపంచ బ్యాంకోడి పుణ్యమాని అట్లా కలిసొచ్చింది - ఏదో... ఓ ఇరవై ముప్పయివేల ఇండ్ల మీటర్లు.. అయిదారొందల పంపుల మీటర్లు... అబ్బో... (బాబుగారు ఆనందంతో పంచె పైకి దోసుకుని రెచ్చిపోయాడు)

బాబుగారి భార్యగారికి మాత్రం ఈ కరంటు మీటరు బిల్లు కట్టడం వరకే తెలుసు. ఏదో అపుడపుడు కరంటు ఛార్జీలు పెరిగినాయని తెలిసి - పెంచిన వాడ్ని శాపనార్థాలు పెట్టి వూర్కోవడవే తెలుసు! మరి ఈయనగారేమో అసలు ఈ కరంటునే కొనిపారేశా నంటున్నాడు - ఏటో అర్థం కాదు... తికమకగా వుంది.

"ఏ దుకాణంలో అమ్మినారు - సూపర్ బజార్లోగాని కొన్నారా!" ఆవిడ బేలగా అడిగేసరికి బాబుగారు మటమటలాడిపోయినారు. ఇంకా మన రాష్ట్రంలో ప్రపంచ బ్యాంకూ... చంద్రబాబుగారు తెచ్చే అప్పులూ.. వాటి వ్యవహారం తెలవని తెలివి తక్కువ దద్దమ్మ సాక్షాత్తు తన ఇంట్లోనే వున్నందుకు కాస్తంత సంబరపడిపోయాడు.

"ఆడమేళం... బుర్రతక్కువ.. మన చంద్రబాబు గారు ఈ కరంటులో 'ఇగ పని కాదనుకుని' సుబ్బరంగా నాలాంటి మోతుబరులకు ఏరియాల వారీగా ఏకంగా కరంటు సబ్‌స్టేషన్లు వేలానికి పెట్టి అమ్మేస్తున్నాడు. అ...ర్థ... మ...యిందా"?

"అయ్యో.... ఆయనగారే వుంచుకోక అమ్ముకోటం ఎందుకూ-పైకం అవసరపడిందా? సరిగ్గా యాపారం నడవటం లేదా? లాభాలు తక్కువైనయే పాపం"! ఆవిడ చాలా జాలిగా అంది.

"ఓర్నీ... మేళం! అమ్మడానికి అవేమైనా

ఆయన తాతగారు సంపాదించినవా? అయ్యగారు కొని పారేసినవా? అవన్నీ మనవే.. అంటే జనాల ఆస్తే... జనం డబ్బుల్తోని పెట్టుకున్నవే!" ఆయనగారు మాట ముగించేలోగానే ఆవిడ నోరంతా వెళ్ళబెట్టి చాలా చోద్యంగా చూసి బుగ్గలు నొక్కుకుంది. "అయ్యో... మరి అట్లా బినామీగా అమ్మితే పోలీసులు పట్టుకోరండీ చోద్యంగానీ... మన సొమ్ము... చెలకలు గవి మనం అమ్ముకుంటేనే లక్షమంది లక్ష రకాలుగా ఆడిపోసుకుంటారు.. పాపం!"

"ఓసినీ.. అవన్నీ ఒక ఒప్పందం... అంటే జనాలకు నాణ్యమైన కరంటును అట్లా జనాలకు గవర్మెంటే అందించలేదని కనిపెట్టి ఇట్లా మాలాంటోళ్ళకు అమ్మి పారనూకితే మేలురకం కరంటు మేమయితే రోజుకు పాతిక గంటలిస్తామని... అట్లా చేస్తారన్నమాట! అర్థమైందా?" ఆయనగారు ఈ మాట తిన్నగా చెప్పకుండా పండ్లు పటపటలాడించి మిక్కిలి రౌద్రంగా గట్టిగా చెప్పడంతో ఆవిడగారి గుండె కాస్తంత శాంతించి బేలగా చూసింది-ఏంటోగోల!

"సర్సరె.. మరి మీరేమో డబ్బులు పెట్టి కొంటరు.. మరి మనకేంటి లాభం?"

"అదీ.. ఏవుందీ... మీటరు బిల్లుల్ని లగాయించి ఇళ్ళమీదపడి జమాయించి జబర్దస్తీగా వసూళ్ళు చేయడానికి జెమాజెట్టీల్లాంటి జవాన్లను తగిలించనూ - హూఁ.. డబ్బులు కట్టనోడి ఇల్లు జప్తు.. మటాష్! మీటర్లు పీకి మన గొడ్ల కొట్టంలో పెట్టించనూ! అబ్బో! పెద్ద గ్యాంగునే తయారు చేయాలి.. దానికి మంచి లీడరు ఇంజనీరు చదివినోడ్ని... అదే ఒక ఆఫీసర్ని కూడా మనవే పెట్టుకోవాలి! చాలామంది నౌకర్లు.. బిల్లు కలెక్టర్లు... దొంగ కరంటు తీగలు తగిలిచ్చి నోళ్ళని ఒడిసి పట్టుకోడానికి రేసుకుక్కల్లాంటి పటాలం..."

ఆవిడగారి కళ్ళు ఆనందంతో మిలమిలా మెరిసిపోయాయి. వెంటనే చప్పున అందుకుని "అబ్బ.. అట్లా అయితే బాగుంది.. మా అప్పగారి కొడుకు... మా చినతమ్ముడు పనీపాటలేక రికామీగా తిరుగుతున్నారు. వాళ్ళకి జమాను వద్దు.. లీడరుగాడ్ని... ఆఫీసరుగా ఒకడ్ని పెట్టాలె.... వాళ్ళైతే ఫస్టు... అబ్బ.. ముందు వాళ్ళను పిలిపించండీ....

ఆవిడ తొందరపాటును బాబుగారు ఒక గదరింపుతో నీరుగార్చాడు. "అరె... ముందు సబ్‌స్టేషను.. దాని లెక్కలు.. పగ్గాలు చేతికిరానీ.. ఒసే.. నీకో రహస్యం చెప్తా... బయట వాగకు... విను - మొత్తం ఇపుడు వసూలయ్యే బిల్లు డబ్బు లెక్కల్లో సగమే చూపించి.. ఆఫీసర్లను కట్టుకుని... లంచాలిచ్చి సగానికే సెటిల్ చేసి పారేశా... నికర లాభం ఇప్పటికే సగం..!" బాబుగారు చుట్ట వెలిగించి బహు మురిపెంగా అన్నాడు.. ఆవిడ మొహం బూరెలా వుబ్బిపోయింది. వెంటనే స్టూలు లాక్కుని దగ్గరగా జరుపుకుని కూలబడింది.

"అంటే ఇన్ని కరంటు మీటర్లు.. పంపుల మీటర్లు అన్ని మనకిందనే వుంటాయన్నమాట.... అబ్బో... ఇంతమందికి మనవే కరంటు సప్లయి చేస్తాం.. అబ్బో...!"

బాబుగారు మెచ్చుకోలుగా చూశాడు - సోమయ్య ఆదరాబాదరాగా వచ్చాడు. "బాబోయ్ - కాగితాలిచ్చేశా - బావా... వచ్చే నెల నుండి యూనిట్‌కు రెండు రూపాయలు పెంచిపారనూకితే బోలెడు లాభం.... డబ్బే డబ్బు!"

"కరంటు ఛార్జీలు మనం పెంచితే జనం వూరుకుంటారా అని! మన్లాంటి యజమానులందరూ ముందు కలిసి ఒక సిండికేటుగా ఏర్పడితే మన బ్రాందీ షాపుల మోడల్లో అట్లాగే పెంచి పారేయొచ్చు..." బాబు బొళబొళమని నవ్వాడు - సోమయ్యగాడు మాత్రం ఎవడెవడి ఇంటికి తక్షణమే కరంటు పీకిపారేయాలో.. ఎవడి పొలానికి ఎన్ని గంటలు మాత్రమే కరంటిచ్చి వాళ్ళను తమ ఇంటి చుట్టూ ఎట్లా గిరగిరా తిప్పాలో లొటికెలు వేస్తూ చెప్పి పారేస్తున్నాడు - ఈ లోపున బాబుగారి భార్యగారికి అతిపెద్ద ధర్మసందేహం ఓటి మనసులోకి వచ్చి వుండబట్టలేక అడిగింది.

"అంతా బానే వుందిగానీ.. ఇపుడే ఏ రోజూ కరంటు సరిగా వుండి చావక అవతల బాబుగారు చేతులెత్తేస్తున్నారు. ఇక మీరు కొనుక్కుని కూలబడింతర్వాత అసలు కరంట్ సరిగా తయారుగాక సప్లయ్ సరిగా జరక్కపోతే ఎట్లా అమ్ముకుంటారు?"

బాబుగారు, సోమయ్యగారు వెంటనే మిడి గుడ్లేశారు.

"ఏదో రూపాయి రెండూ గవర్నమెంటు పెంచితే గోలచేసి... ఎవడ్నడగాలో తెలవక జనం గోలచేసి వూరుకున్నారు. కానీ ఇపుడు ఇంటిమీద బడి మన ఇటుకలు కూడా పీక్కుపోతారు - వీపు సాపు చేస్తారు - బుర్రగొరిగి....

అప్పటికే బాబుగారు కుర్చీలో నుండి దబ్బున కిందపడి మూర్ఛలోకి జారుకున్నాడు - సోమయ్యగాడు పత్తాలేడు!

(బాబుగారేమో తన భవిష్యత్ కరెంటుతోనే ముడిపడి వుందని ఉద్ఘాటించారు!)

అతడు శ్రీనాథుడు...

లక్ష్మి

అలనాడు మయసభలో మయుడు ఏమి విచిత్రాలు సృష్టించేడో పూర్తి వివరాలు మనకు తెలీవు. నీళ్ళ మడుగుని నేలగా చూపించేడంటారు. అది కేవలం నేలని భ్రమించిన రారాజు - రాజసంగా అడుగు పెట్టి ఆ మడుగులో బుడుంగున మునిగిపోయేడంటారు. కటిక నేలని నీళ్లమడుగుగా చూపించి అడుగు పెడితే నిండా మునిగిపోతారని భయపెట్టేడంటారు. ఆ భయంతో ఎంతకీ తెమలని పక్కదారిలో నడిచి రారాజు భంగపడ్డాడంటారు. ఇదిగో సింహద్వారమని బొమ్మగీసి భ్రమ పెట్టేడంటారు. ఆ ద్వార ప్రవేశం చేసి రారాజు ముక్కు పచ్చడి చేసుకున్నాడని చెబుతుంటారు. ఇల్లాంటి అనేకానేక విడ్డూరాలతో మయసభని మలిచిన మయుడు గొప్ప ఆర్కిటెక్టని అంటారు. అతని పనితనం మనల్ని ముగ్ధుల్ని చేస్తే చేసి ఉండవచ్చు. అతని సొంత బతుకులో ఎన్ని చిరాకులున్నాయో మనకి తెలీదు. వదిలేయండి. ఇంచుమించు మయుడి మాదిరి వాడే రచయిత కూడా! మయుడు నేల మీద తన



పనితనం ప్రదర్శిస్తే - రచయిత కాగితాల్లో సృష్టిస్తున్నాడు. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు సృష్టించడంలో అతనికి అతనే సాటి! ఈ సృష్టి కార్యక్రమాన్ని సమస్తమైన రచయితలూ ఒకే విధంగా పోషిస్తారని చెప్పడానికి వీల్లేదు. తమ తాహతును బట్టి గ్రేడులుంటాయి. మనకి అందుబాటులో వున్న గ్రేడు రచయితల గురించి ఇక్కడ ముచ్చటించదలుచుకున్నాను!

రచయిత అనగానే ఇంటా బయటా బోలెడు గొడవలు తగులుకుంటాయి. ముందు ఇంటి భాగోతం గురించి మనవి చేసుకుంటాను. రాత్రంతా దస్తాల కొద్దీ కాగితాలు సిరాతో ఖరాబు చేసి వుంటారు గనక శ్రీవారు పెందరాళే నిద్రలేవరు. దీనికి తోడు - తెల్లవారుఝామున - వారు కొన్ని టెక్నికలర్ కలలు కనేసి వుండటం మూలంగా - వాటి హేంగోవర్ నుంచి బయటపడలేరు. ఏడింటికో, ఎనిమిదికో మంచం దిగుతారు. రచయిత గనక - మామూలు మనిషిల్లె - తన పని తాను చేసుకోలేదు. కొన్ని శబ్దాలూ సైగలతో - పేస్టూ, సోపు, టవల్ వగైరాలు అందించవలసిందిగా భార్యామణికి ఆజ్ఞలు జారీ చేస్తారు. వారికి వారి అర్ధాంగి - అప్పుడప్పుడు మాత్రమే భార్యగా కనిపిస్తుంది. తరచుగా ఆమెను వారు కేవలం పనిమనిషిగానే భావిస్తుంటారు. అంచేత ఆమెను శ్రీవారి అవసరాన్ని బట్టి పనిమనిషిగానూ, భార్యగానూ ఉదహరించవలసి వుంటుంది. పాత్ర పోషణలో ఆమె ఏ పాటి లోపం చోటు చేసుకున్నా - రచయిత గారి మూడ్ మట్టి కొట్టుకుపోతుంది. రాయవలసిన అద్భుత నవల్లో కొన్ని ఆణిముత్యాల్లాటి వాక్యాలను కాకులెత్తుకుపోయినట్లు ఫీలైపోతారు. చెడ్డ చిరాకు పడతారు!

ఈ బీభత్సం బాగా తెలిసిన అతివ గనక - ఆమె అతని మెదడు పాడైపోకుండా జాగ్రత్త పడుతుంది. రచయితగారు అప్పుడప్పుడు పరాకు ఘట్టంలో పడిపోతారు. చొక్కా మీద బనీను తొడుక్కోవడం లాంటి తిక్క పనులు శ్రీవారు చేస్తున్నప్పుడు - వారు ప్రపంచాన్ని మరిచిపోయి కాల్పనిక జగత్తులో కాలక్షేపం చేస్తున్నారని శ్రీమతి భావించాలి. భావించి ఊరుకుంటే సరిపోదు. ఆహా మహారచయితలంతా ఇంతే కాబోలని కామెంటు ప్రయోగించాలి. అది షర్టు. ఇది బనీను అని గుర్తు చేయాలి. అప్పుడతను తన తప్పుడు చేష్టలకి సిగ్గు పడకుండా - తన రచయిత తనానికి గర్వపడతాడు. అర్ధరాత్రీ, అపరాత్రీ రచయితగారు పడగ్గదిలో పిచ్చెక్కినట్టు తిరుగుతుంటారు. ఈ వెర్రివేషాలన్నీ ఆలోచనా ప్రక్రియలో ఒక భాగంగా ఆమె భావించాలి. అందుకు అనుగుణంగా - టేబిల్ అక్కడుందనీ, మంచం దాని పక్కనే వుందనీ - ఆ గదిలో వున్న సమస్త వస్తువుల్నీ భర్తకి గుర్తు చేస్తుండాలి! రచయితలింతే అంటో రచయిత లక్షణాలను ఉటంకించాలి. అప్పుడు రచయితగారు కళ్లజోడు సవరించుకుంటారు. చిద్విలాసంగా చిరునవ్వు చిందిస్తారు. ఆ నవ్వు ఆమెకి గొప్ప భరోసా ఇచ్చినట్టు గాలి పీల్చి వదలాలి!

నిద్రమానుకుని చేస్తున్న సేవలు శ్రీవారిని తృప్తి పరుస్తున్నాయో లేదో కనుక్కోవాలి. అంతే తప్ప - శ్రీవారు ఏమి రాస్తున్నారో, ఆ రాతకోతలు ఏపాటి విలువైనవో వగైరా వివరాలు ఆమె శ్రీవారిని అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయకూడదు. వారి రాతల్లో ఎన్ని అచ్చవుతున్నాయో ఎన్నెన్ని ఆణిముత్యాలు ఇంటికి తిరిగి వస్తున్నాయో తెలుసుకోకూడదు. ఆమె చేయవలసిందల్లా - శ్రీవారి మూడు గ్రాలు ముదనష్టం గాకుండా కనిపెట్టుకోడమే! ఇది చాలా సింపులని శ్రీవారు అనుకుంటారు. ఏనాటి శాపమో ఈనాడు ఈ విధంగా తగులుకుందని ఆమె సరిపెట్టుకుంటుంది! ఇది ప్రతిరోజూ రచయిత గారింటో తప్పనిసరిగా జరిగే డ్రామా! ఇంటో ఆ విధంగా వెలిగిపోతున్న రచయిత గారికి అప్పుడప్పుడు సాహితీ సమావేశాల్లో పాల్గొనే అవకాశం తగుల్తుంది. అప్పుడు వారు అర్ధాంగి ముందు మరింత రెచ్చిపోతుంటారు. సభకి వెళ్లే ముందు శ్రీనాథ మహాకవి టైపులో ముస్తాబు చేసుకుంటారు. వారిది అమోఘమైన తేజస్సు అని వారు అనుకునేందుకు అనువుగా - శ్రీమతి వారికి దిష్టి తీయాలి. జాజికాయ జాపత్రి కలిపిన తాంబూలం వారి నోటికి అందించాలి. వారి వంటి మీద పాయిజనో, కోబ్రానో - ఏదో ఒక బ్రాండు సెంటు స్ప్రే చేయాలి. అంతలో సభవారు పంపినకారు రానే వస్తుంది. శ్రీనాథుల వారు ఎంతో ఠీవిగా ఆ కారెక్కుతారు !

ఇంతవరకు హుందాగానే వుంటుంది వ్యవహారం! సభలో అనేక మంది ప్రసంగిస్తారు. శ్రీవారు కూడా గొప్ప విషయాలు సభలో మాటాడి దండతో సహా ఇంటికొస్తారు. అలిసిపోయేను డిస్టర్బ్ చేయద్దని బోర్డు కడతారు. మరుసటి రోజు ఉదయం ఆరింటికి వచ్చే వార్తాపత్రిక కోసం - తెల్లవారుఝామున నాలుగ్గంటల నుంచే ఎదురు చూస్తుంటారు. పేపరొస్తుంది. గతరాత్రి జరిగిన సాహితీ సభ తాలూకు వివరాలు ఫొటోతో సహా ప్రచురితమవుతాయి. ఆ ఫొటోలో తను కనిపించడు. షాకు తింటాడు. గుండె దిటవు చేసుకుని వార్త చదువుతాడు. ఆ వార్తలో - ప్రముఖులు ఎవరెవరు ఏమి సెలవిచ్చేరో విపులంగా రాస్తారు. అందులో కూడా తన పేరుండదు. బిక్కమొగం పెడతాడు. వార్త చివర్లో - చిన్నస్వామి, పెద్దస్వామి తదితరులు పాల్గొన్న ఈ సభ విజయవంతంగా ముగిసిందని ముగిస్తారు. తన పేరూ తన ప్రసంగం తదితరుల్లో కొట్టుకుపోయిందని శ్రీనాథుడు షాకు తింటాడు. కోపమొస్తుంది. దుఃఖిస్తాడు. సిగ్గు తన్నుకొస్తుంది. దాచుకుంటాడు. తదితరులంటే అర్థమేమిటని అర్ధాంగిని అరవైసార్లు అడుగుతాడు. ఇంటో నా పాత్ర ఏమిటో - సభలో మీ పాత్ర కూడా అంతేనని ఆమె సమాధానం చెప్పాలనుకుంటుంది! సంస్కారం అడ్డం పడుతుంది. అంచేత ఏమీ చెప్పకుండానే - పేస్టూ బ్రష్షూ అతని చేతిలో పెడుతుంది! తదితరులకు అర్థం తెలీని అతివ తనకి భార్యగా వచ్చినందుకు అతను విసుక్కుంటాడు. విసుక్కుంటూనే బాత్‌రూం ప్రవేశం చేస్తాడు. ఇదీ మగమారాజు లక్షణం! ◆

ఐ.ఎల్.ఎన్.చంద్రశేఖర్

ప్రాచీన జైనక్షేత్రం దానవులపాడు


పార్శ్వనాధుని విగ్రహం

క్రీస్తుపూర్వం ఆరవ శతాబ్దం నాటి వైదిక మతం ఆడంబరయుతమై... సామాన్యు నికి దూరమై... వారికి ఆధ్యాత్మిక సంతృప్తిని కలిగించని స్థితిలో అనేక నూతన ఆలోచనలు తలెత్తాయి. అటువంటి పరిస్థితులలో జైనమతం, బౌద్ధమతాలు ఆవిర్భవించాయి. ఆధ్యాత్మిక చింతనలో అనేక మార్పులకు ప్రయత్నించాయి. అలాంటి ప్రాచీనమైన జైనమతానికి కేంద్రంగా విలసిల్లిన ప్రాచీన జైనక్షేత్రం 'దానవులపాడు'.

కడప జిల్లా జమ్మలమడుగుకు ఏడు కి.మీ. దూరంలో దానవుల పాడు పెన్నానది ఒడ్డున వుంది. 10వ శతాబ్దానికి చెందిన రాష్ట్రకూటులలోని మూడవ ఇంద్రుని కాలంలో ఇది జైనక్షేత్రంగా పేరు గాంచింది.

జైన శాసనాలు దీనిని కరిమారి అనే పేర్కొన్నాయి. పెన్నానది తీరాన ఇది ఉన్నందున వరద దెబ్బ నుంచి కాపాడటానికి దీని చుట్టూ ఎత్తయిన గోడను నిర్మించారు. కాలక్రమంలో అది పడిపోయి ఇసుక మేటలో పూడిపోయింది. ఈ జైనక్షేత్రం పెన్నానది ఇసుక తిన్నెలలో కూరుకొని పోగా ప్రసిద్ధ పండితులు జయంతి రామయ్య పంతులు కృషి వల్ల 1903లో తవ్వకాలు జరిగాయి. ఈ తవ్వకాల వల్ల ఈ క్షేత్రం వెలుగు చూసింది. జైన శిల్ప ప్రక్రియలను, రీతులను తెలుసుకొనుటకు దానవులపాడులోని అవశేషాలు బాగా ఉపయోగపడతాయి. రాష్ట్ర కూటుల కాలమున విడిప్రతిమలను తయారు చేయు కర్మాగార మొకటి ఇక్కడ ఉండి ఉంటుందని భావిస్తున్నారు. 24 మంది తీర్థంకరులు, ఇతర ప్రతిమలు, పృధుల ప్రమాణములతో ఇక్కడనే రూపొందించబడి వుంటాయి. ప్రస్తుతం పద్మావతి విగ్రహం మాత్రమే అక్కడ లభించింది. ఇది ప్రాచీన రీతిలోగాక బంకూరులోని అంబికారూపమును, అనుమకొండలోని పద్మావతీ ప్రతిమలో ఉన్న శిల్పకళారీతిని కలిగి ఉంది.

ఇక్కడ కన్నడ శాసనం ఒకటి (696-733 క్రీ.శ. నాటిది) బయటపడింది. చారిత్రక ఆధారాలను పరిశీలిస్తే క్రీ.శ. 10వ శతాబ్దానికి చెందిన రాష్ట్రకూట వంశానికి చెందిన మూడవ ఇంద్రుడు (915-27) ఇక్కడ 16వ తీర్థంకరుడు శాంతినాధుని స్నపన నిధికోసం ఒకస్నాన పీఠాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. దాని కింద అధిష్టానం వృత్తాకారంగా వుంది. దాని నిలువు పక్కలపై శిల్పాలు చెక్కి ఉన్నాయి. క్రీ.శ. మొదటి శతాబ్దంలో మధురలో రూపొందిన జైన స్థూపంలో వలెనే ఈ స్నాన పీఠపు అధిష్టాన శిల్పంలో కొన్ని చోట్ల ఎద్దు, కొన్ని చోట్ల గుర్రపు బళ్ళపై ఆసీనులైన దపంతుల బొమ్మలున్నాయి. ఇది కదంబ శిల్ప సంప్రదాయాన్ని పోలి ఉంది. తమతమ వాహనాలపై ఆసీనులైన దిక్పాలురు కూడా అందులో కన్పిస్తారు. ఈ శిల్పాలలో ఒకచోట రెండు తీగెల వీణ బొమ్మ కూడా వుంది. ఎల్లోరాలో వలెనే దానవులపాడులో కూడా సర్వతో భద్రక లేక చౌముఖ ప్రతిమలు కన్పిస్తాయి. ఇక్కడ జరిపి తవ్వకాలలో జైన దేవాలయాలు, నాలుగు ఖనన శిలలు, రెండు చౌముఖములు, తీర్థంకర ఫలకం, 3 మీ ఎత్తుగల జైన తీర్థంకరులైన పార్శ్వనాధుని విగ్రహాలు రెండు లభించగా వాటిని మద్రాసులోని మ్యూజియంలో వుంచారు.


దానవులపాడు శిధిలాలు

కాగా ప్రస్తుతం ఇక్కడ జైన ఆలయం, ప్రక్కనే రెండు శిధిలాలయాలు, ప్రహరీ గోడ వంటివి దర్శనమిస్తాయి. ఆలయం ప్రాంతం చుట్టూ 15 అడుగుల ఎత్తయిన ప్రహరీగోడ వుంది. ఆలయంలో పార్శ్వనాధుని విగ్రహం వుంది. ఈ విగ్రహం దాదాపు 12 అడుగుల ఎత్తు వుంది. దీర్ఘచతురస్రాకారపు పీఠంపై నగ్నంగా అర్ధపద్మాసనా స్థితిలో వున్న పార్శ్వనాధుని విగ్రహాన్ని మనం దర్శించవచ్చు. పార్శ్వనాధుని తలమీద ఐదుపడగల సర్పం కనపిస్తుంది.

జైన మతమున ఖనన శిలలు ప్రత్యేక విశిష్టత కలది. జైన ఆచార్యులకు, ప్రముఖ శిష్యులకు అవి ఉద్దిష్టములు. వీనిలో ప్రతిదానిలోనూ పై భాగమున తీర్థంకరుడు, మధ్యభాగంలో భక్తద్వయం, కింది భాగంలో శాసనం ఉంటుంది. దానవులపాడులోని ప్రతి నిషిధ శిలలోనూ పై భాగమున పడగ కలిగిన ఒక తీర్థంకరుడు, దానిపైన త్రిపట్ట ఛత్రము కన్పిస్తుంది. ఇరువక్కల చివరలందు వింజామరులున్నాయి. తీర్థంకరుని పీఠము కింద సుపార్శ్వనాధుని చిహ్నము, నెలవంక గుర్తు కలిగిన చంద్రప్రభాచార్యుని సింహపు చిహ్నం గల వర్ధమానుని ప్రతిమలు కన్పిస్తాయి.

ఈ ఆలయం పక్కనే శిధిలమైన లేదా మధ్యలో నిలిచిపోయిన కట్టడాలు కనిపిస్తాయి. ఆలయం పక్కనే పెన్నానది ప్రవహిస్తూ వుంటుంది. ఆలయం నుంచి పెన్నానదిలోనికి వెళ్ళడానికి 18 తపలు నిర్మించబడి వున్నాయి. ఈ తపలకు ఇరువైపులా కట్టడంపై వున్న శిల్పాలు శోభితమై ఆకర్షిస్తాయి. నాగపడగలు, చెట్టుఎక్కుతున్న వానరం, ఏనుగులు, గణపతి మొదలైన శిల్పాలు వున్నాయి.

అతి ప్రాచీన జైనక్షేత్రమైన 'దానవులపాడు'ను ప్రతిఒక్కరూ దర్శించి ఆనందించవచ్చు. ◆

పినపాక పద్మావతి

నలభై దాటినా అలుపెరుగని నవ్రతిలోవా

ఆమె పేరు చెబితేనే ప్రత్యర్థులకు ముచ్చెమటలు పోస్తాయి. నలభై ఆరు సంవత్సరాలు దాటినా ఆమెలో ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతూ ఉంటుంది. టెన్నిస్ రాకెట్‌తో కోర్టులో అడుగు పెడితే ఎంతటివారైనా గజగజలాడాల్సిందే. 18 సింగిల్స్, 31 డబుల్స్, ఎనిమిది మిక్స్‌డ్ డబుల్స్ సహా మొత్తం 57 టైటిల్స్ ఆమె సొంతం. ఆమే అమెరికా వెటరన్ క్రీడాకారిణి మార్టీనా నవ్రతిలోవా. ఇటీవల మెల్‌బోర్న్‌లో ముగిసిన ఆస్ట్రేలియా ఓపెన్ టెన్నిస్ టోర్నమెంటులో భారత్ ఆటగాడు లియాండర్ పేస్‌తో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. మరో గ్రాండ్ శ్లామ్‌ను తన ఖాతాలో జమ చేసుకుంది. ఆస్ట్రేలియాలో ఇదే నవ్రతిలోవాకు తొలి మిక్స్‌డ్ టైటిల్ కావడం గమనార్హం. నాలుగు ప్రధాన టోర్నమెంట్లలో సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్స్‌ను సాధించి 'గ్రాండ్' గ్రాండ్ శ్లామ్ పూర్తిచేసుకున్న అరుదైన రికార్డును ఆమె సొంతం చేసుకుంది. ఎనిమిది సంవత్సరాల విరామం తర్వాత తొలి గ్రాండ్ శ్లామ్ ఆడిన నవ్రతిలోవా తన చిరకాల కలను నిజం చేసుకుంది. ఫైనల్‌లో నవ్రతిలోవా, పేస్ జోడీ అత్యద్భుతమైన స్ట్రోక్‌ప్లేతో 6-4,7-5 స్కోరుతో ఉడ్‌బ్రిడ్జ్, ఎలెనీ డేనిలిడొ జంటను వరుస సెట్లలో ఓడించింది. 24 సింగిల్స్ సహా 62 టైటిల్స్ సాధించిన మార్గరెట్ కోర్ట్ (ఆస్ట్రేలియా) కంటే నవ్రతిలోవా కొద్దిగా వెనుకబడి ఉన్నప్పటికీ ఆమె సొంతం చేసుకున్న రికార్డులు ఎన్నో... ఎన్నెన్నో. అతిపెద్ద వయసుతో (46 సంవత్సరాల మూడు నెలలు) గ్రాండ్ శ్లామ్ ఈవెంట్‌లో టైటిల్ గెలుచుకున్న ఏకైక టెన్నిస్ తార నవ్రతిలోవానే. 1942లో ఆస్ట్రేలియన్ పురుషుల డబుల్స్‌ను చేజిక్కించుకున్నప్పుడు నార్మన్ బ్రూక్స్ వయసు 46 సంవత్సరాల రెండు నెలలు. అప్పటి నుండీ పదిలంగా ఉన్న ఆ రికార్డును మార్టీనా ఇప్పుడు బద్దలు కొట్టింది. 27 సంవత్సరాల టెన్నిస్ కెరీర్‌లో ఆమెకు అందని ద్రాక్ష పండుగా మిగిలిన ఆస్ట్రేలియా ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్‌ను కూడా గెలుచుకొని విజయాలను సంపూర్ణం చేసుకుంది. నవ్రతిలోవా గత సంవత్సరం వింబుల్డన్‌లో ఉడ్‌బ్రిడ్జ్‌తో కలిసి ఆడింది. ఈ సంవత్సరం ఆస్ట్రేలియా ఓపెన్‌లో వరల్డ్ నెం.1 డబుల్స్ మాజీ క్రీడాకారుడు పేస్‌తో కలిసి బరిలోకి దిగింది. ఫైనల్ గేమ్‌ను డబుల్ ఫాల్ట్‌తో ప్రారంభించినా అదృష్టం కలిసొచ్చింది. ప్రేక్షకుల సహకారం మరువలేనిదని టైటిల్ గెలుచుకున్న అనంతరం నవ్రతిలోవా వ్యాఖ్యానించింది. గత సంవత్సరం వింబుల్డన్‌లో తనతో కలిసి ఆడిన నవ్రతిలోవా ఇప్పుడు అత్యద్భుత స్ట్రోక్‌ప్లేతో అబ్బురపరచిందని ఉడ్‌బ్రిడ్జ్ చెప్పారు. "ఆమె ఈ రోజు చరిత్ర సృష్టించింది" అని సంతోషం వ్యక్తంచేశాడు. నవ్రతిలోవా చివరిసారిగా 1995లో 56వ గ్రాండ్ శ్లామ్ గెలుచుకుంది. వింబుల్డన్‌లో జొనాథన్ స్టార్క్‌తో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్ కైవసం చేసుకుంది. 1990లో చివరిసారిగా వింబుల్డన్‌లోనే సింగిల్స్ టైటిల్ సాధించింది. మొత్తంమీద ఆమె 167 డబ్ల్యుటిఏ టూర్ సింగిల్స్ టైటిల్స్‌ను, 166 డబుల్స్ ఛాంపియన్‌షిప్స్‌ను తన ఖాతాలో జమ చేసుకుంది. వయసు పైబడుతున్నా నవ్రతిలోవా పోరాటపటిమ అమోఘమని, తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని పేస్ కొనియాడాడు. అతనికి ఇది రెండవ మిక్స్‌డ్ డబుల్స్ గ్రాండ్ శ్లామ్ టైటిల్. "నాకు ఈ ఏడాదితో 30 ఏళ్ళు నిండుతాయి. వయసు మీరుతోందని అనుకున్నా. అయితే 46 ఏళ్ళు దాటినా నవ్రతిలోవాలో ఏ మాత్రం పట్టు సడలకపోవడం ఆశ్చర్యం కలిగించింది. చిన్నప్పుడు ఆమె ఆట చూసేవాడిని. అనేక వింబుల్డన్ టైటిల్స్ గెలుచుకొని చరిత్రను తిరగరాసిన ఆమెతో కలిసి ఆడతానని ఏనాడూ అనుకోలేదు. ఈ వెటరన్ క్రీడాకారిణికి శిరసు వంచి జేజేలు పలుకుతున్నా" అని చెప్పాడు. మార్గరెట్ కోర్ట్ తర్వాత ప్రధాన ఈవెంట్లలో అత్యధిక సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్స్ సాధించిన ఘనత నవ్రతిలోవాదే. హ్యాట్సాఫ్ టు మార్టీనా...



ఆస్ట్రేలియా ఓపెన్‌లో నవ్రతిలోవా క్రీడాపాటవాన్ని ప్రస్తావించినప్పుడు సింగిల్స్ టైటిల్ విజేత ఆండ్రీ అగస్సీని కూడా గుర్తుకు తెచ్చుకోవాల్సిన అవసరముంది. అతనికి కూడా త్వరలో 33 సంవత్సరాలు నిండుతాయి. అయినా తనలో చేవ తగ్గలేదని నిరూపించుకున్నాడు. అతిపెద్ద వయసులో ఆస్ట్రేలియా గ్రాండ్ శ్లామ్ టైటిల్ చేజిక్కించుకొని 1972లో ఆండ్రీ జిమెనో సృష్టించిన రికార్డును అధిగమించాడు. అంతేకాక ఆస్ట్రేలియా ఓపెన్‌లో వరుసగా 21 మ్యాచ్‌లు గెలుచుకొని సరికొత్త రికార్డు సృష్టించాడు. అగస్సీ కంటే గ్రాండ్ శ్లామ్ టైటిల్స్ ఎక్కువగా గెలుచుకున్న క్రీడాకారులు కేవలం ఐదుగురు మాత్రమే. అంతేకాక నాలుగు ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్స్ గెలుచుకున్న నాలుగవ వ్యక్తి అగస్సీ. ◆

కథ

ఎదిరించే నిలబడు

పులి కళ్యాణి

'మొత్తం టాబ్లెట్లు ఇచ్చావా?' మెడికల్ షాపు యజమానిని అడిగాడు రాజు. ' ఫిఫ్టి ఎంజి పది గోళీలు' బ్లడ్‌ప్రెషరా? అంటూ పొట్లం చేతిలో పెట్టాడు. రాజు ఆ పొట్లాన్ని అందుకొని డబ్బులిచ్చేశాడు. రాజుకు చాలా కంగారుగా ఉంది. ఆందోళనగా కూడా ఉంది. అవతల నాన్నకు వంటి మీద స్పృహ లేదు. గబగబ మందుల షాపాయన దగ్గర నుంచి మందుల చీటి అందుకొని మెట్లు దిగాడు.

⋆ ⋆ ⋆

తాను గత పదిహేనేండ్లుగా ఎందుకు చదివినట్లు? ఏం చదివినట్లు? తాను కాలేజీలో చేరిననాటి రోజులు గుర్తుకు వచ్చాయి. అంతా థ్రిల్లింగుగానూ, గర్వంగానూ ఉండేది. నాన్న మూడు జతల కొత్త బట్టలు కొన్నాడు. తనకు బాగా నచ్చిన బూట్లు కూడా! కాలేజీ కదా... ఆమాత్రం లేకపోతే తన విలువేముంటుందీ? అబ్బో కాలేజీలో ఎంత సందడో! ఎన్ని కొత్త మొహాలు......తెలిసినవారి పలకరింపులు...పరామర్శలు! అంతా కొత్త!

హైస్కూలు చదువు...అది బావో....చిన్నపాటి కుంట చెరువో అనిపించేది. కాలేజీ జీవితం ఎంత విశాలమైనది. లెక్చరర్లు టంఛనుగా వచ్చి పాఠాలు చెబుతుంటే ఎంత హుషారనిపించేది. తాను నోట్సు కూడా రాసుకునేవాడు. నాన్న ప్రతినెలా తన చిల్లర ఖర్చులకు పాకెట్‌మనీ ఇచ్చేవాడు. బయటి ఊర్ల నుంచి వచ్చిన వారు కొందరు హాస్టల్లో ఉండేవారు. మరికొందరు గదులు కిరాయికి తీసుకొని చదువుకునేవారు. చాలా మంది స్నేహితులు!

ఆ స్నేహితుల్లోనే కొందరు కాలేజీ ఎగ్గొట్టి మ్యాట్నీలకు చెక్కేసేవారు. ఒకటి రెండు సార్లు తనూ వాళ్ల వెంట వెళ్లాడు. మూడోసారి విషయం తెలిసి నాన్న తన దుమ్ము దులిపాడు. కొట్టినంత పని కూడా చేశాడు. అమ్మ అడ్డం రాకపోతే అంతపనీ జరిగిపోయేది కూడా. ' కాలేజీలో చేరింది చదువుకోవడానికి. చదువు తరువాతనే ఏ సరదా అయినా. సినిమాలు షికార్లు తిరగడానికి ముందు ముందు బోలెడంత జీవితం ఎదురు చూస్తూ ఉంది. ఇపుడు కాదు.......

అబ్బో ! పెద్ద మెగా సీరియలంత పాఠం చెప్పాడు. అందులోనూ నాన్న గత 30 సంవత్సరాలుగా వెలగబెడుతున్నది బడిపంతులు ఉద్యోగం గదా! అదే... స్విచ్‌ఆన్ చేస్తే చాలు....లటలట పాఠం చెప్పుకుపోవడం అలవాటు. మారుతున్న ప్రపంచం....సమాజం...సరదాలు......వీటి గురించి ఆలోచించే అవకాశం అవసరం ఆయనగారికెక్కడిదీ? తనకు తాను గిరులు గీసుకొని అందులో ఈదులాడ్డం తప్ప మరే ఆలోచన్లు లేవు! హు.. ఆయనగారు ఎస్సెల్సీ చదువుకొని ట్రయినింగ్ తర్వాత అన్నీ ప్రయివేట్‌గానే చేసిన బాపతుకు ఈ కాలేజీ జీవితం...ఇందులోని ఆనందం తెలియడం అసాధ్యం. ఎంతమంది ఆడపిల్లలు ఎన్ని రకాల ఓణీలు,స్కర్టులు, 'హాయ్' అని పలకరింపులతో ఈ కాలంతో పోటీపడి పరిగెత్తడంలేదూ! గార్డెన్‌లో వారితో మాట్లాడుతుంటే కాలం అస్సలు తెలుస్తుందా? ఆలోచన్లు దౌడు తీస్తున్నాయా...రేసు గుర్రాలు వీటికేపాటి?

⋆ ⋆ ⋆

రాజు గబగబా ఇంటకి నడుస్తున్నాడు. అడుగులు తడబడుతున్నాయి. అందులోనూ స్లిప్పరుకు తగిలించిన పిన్ను కాస్తా ఊడిపోయింది. వంగి దానిని సరిచేసి మళ్లీ పెట్టుకున్నాడు. మళ్లీ గతం ఒకసారి గుర్తుకు వచ్చింది.

'ఒరే రాజూ....నీ బికాం డిగ్రీ కాగితం నాలిగ్గీసుకోవడానికైనా పనికి వస్తుందంటావా? నాకైతే నమ్మకం లేదు. ఆ డిగ్రీ కాగితంలో సరిగ్గా పట్టుమని పది మిర్చీలు కూడా పొట్లాం కట్టలేం కదా....ఛా..ఛా...ఎందుకురా? అంటూ రవి చీదరించుకున్నాడు.

రవి,రాజు హైస్కూల్లోక్లాస్‌మేట్స్. రవి బిసిఏనో ఎంసిఏనో వెలిగించాడు. దాని కాంతిపుంజాలను యూరప్‌లోనో, అమెరికాలోనో ప్రసరింపచేద్దామనుకున్నాడు. కాని అవి నెరవేరలేదు. చివరికి 'కొల్లాయి గడితేనేమి మా గాంధీ' అని పాటలు పాడుకుంటూ తెలిసినవాళ్లకు, మిత్రులకు వేదాంత రహస్యాలు వివరిస్తూ తిరుగుతున్నాడు.

'నీకసలు పంతులు ఉద్యోగం గ్యారంటీగా రావాలి గురూ...అందులోనూ బిఇడి కూడా వెలగబెడితివి. డిఎస్సీ గిలికితివి..అవునుగానొరె రాజూ మన వెంకటేశంగాడురా....నీ క్లాసుమేటే...

"ఏమైందిరా...వాడు జాబ్‌లో జాయినయ్యాడా?" అంటూ ఆత్రుతగా అడిగాడు రాజు.

ముందు వినరా..మొన్న ఓ నాడు పెళ్లి చూపులకెళ్లాడు. తాదూర సందులేదు గాని మెడకోడోలు అన్న సామెతగా వెళ్లాడు. ఏదో కట్నం డబ్బులతో ఎస్టీడి బూత్, పాన్ జర్దా డబ్బానో పెట్టుకొని తన కాళ్లమీద తాను నిలబడదామనుకున్నాడు. అదీ వాడి ప్లాను ..ప్ఫ్..ప్ఫ్...

"కట్నం ఇవ్వలేమని వాళ్లు గాని చేతులెత్తేశారా?" అని రాజు ...తూహలంగా అడిగాడు.

అది కాదేస్, వీడు బికాం అని తెలిసి ఆ పిల్ల నాకవసరం లేదని ఛీ కొట్టి పారేసింది. వీడు ఉడుక్కుని ఎవరిమీద ఎగరాలో అర్థం కాక జుట్టంతా పీక్కొని ఆజన్మ బ్రహ్మచారిగా ఉండడానికి ప్రాక్టీసు చేస్తున్నాడు.

రాజుకు వళ్లు మండిపోయింది. ఒరే రవి ఇంతకు ముందు బికాం బ్యాచ్‌కి పోస్టింగ్‌లు ఇచ్చారు కదరా? తర్వాత మన సిలబస్ మారిపోయిందా? లేక సబ్జెక్ట్ తరిగిపోయిందా?

ఓరి రాజు నీ సవాలక్ష చచ్చు ప్రశ్నలు నాకెందుకూ? అప్పటి వారు రెండు మూడు కలిపితే అయిదు అని చెప్పేవారు. మీరేమో అయిదంటే మూడు రెండు కలపాలి అంటున్నారు. అదిగో మన ఏలినవారికి ఇలాంటి తకరారు సమాధానాలు నచ్చవు. తికమకలుంటే ఒప్పుకోరు. అందుకే మీకు డోర్సు క్లోజ్ అన్నమాట.

రవిగాడి జోక్‌కు ఏడవాలో, నవ్వాలో రాజుకర్థం కాలేదు. జోక్కైనా, మేకైనా అది దిగాల్సిన చోట దిగుతూనే ఉందాయే. దాని పని దాన్దే.

ఒరే రాజు నీకైతే అవకాశం ఉందిరా..మీడాడీ వాలంటరీ రిటైర్మెంటుగాని పుచ్చుకుంటే అందులో దూరిపోవచ్చు. అంటూ రవి చిటికెశాడు.

అబ్బో మా అయ్య నమ్మిన బంటు ఇంకా సంవత్సరమో, ఆర్నెల్లో సర్వీసుంది. లాభం లేదు, అట్లాకూడా ఇచ్చేది లేదంటుంది కదరా మన గవర్నమెంటు

"అవునవును....ఒరే రాజు మీ పంతులు డాడీ ఈలోపు ఆహా పాలసీ..పద్ధతి ఏమిటంటే ఉద్యోగి అర్థాంతరంగా హరీ మంటే కొడుక్కి క్లర్కుగానో, అటెండర్‌గానో ఉద్యోగం ఇస్తుంది కదరా మన ప్రభుత్వం. వేదాలలో సారమింతేనయా...అంటూ పాటందుకున్నాడు.

రవిగాడెపుడూ ఇంతే. కంప్యూటర్‌లాగా వాడి చిత్తముల్ క్షణ క్షణ భంగురముల్. మీట నొక్కినొక్కగానే ఒక సైట్ నుంచి మరో వెబ్‌లోకి...

నాన్నది ఉక్కులాంటి శరీరమే అయినా ఈరోజు సాయంత్రం ఉన్నట్టుండి విరుచుకుపడిపోయాడు. 'హైబీపీ... హెమరేజ్..జాగ్రత్త...రెగ్యులర్‌గా మందులు వాడు' అని డాక్టర్ చాలా జాగ్రత్తలు చెప్పాడు. హు..రిటైర్‌మెంటుకు మరో ఆర్నెల్లుంది. గ్రాట్యుటీ, అక్కపెళ్లి అప్పు, ఇంటిలోనూ ఆయనది పెద్ద హస్తమే. అందిన చోట అందుకుని చిట్టా పద్దులు తయారు చేసి ఉంచాడు.

చూడు రాజు ఫిఫ్టీ ఎంజి టాబ్లెట్ పూటకు ఒకటి చొప్పున రెగ్యులర్‌గా వేసుకోవాలి అని డాక్టర్ చెప్పాడు.

రెండు వేసుకుంటే త్వరగా నయం కాదా అని ...జు అనాలోచితంగానే అడిగాడు. ఆమాటకు డాక్టర్ ...ద్దురిమి చూశాడు.

హైబీపీ ఒక్కసారిగా లోబిపికి దిగిపోతే పల్స్ ...న్..మనిషి ఔట్.. చెప్పింది విను అంటూ ...నగారు జాగ్రత్తలన్నీ చెప్పి ప్రిస్క్రిప్షన్ చేతిలో పెట్టి ...పోయాడు. రాజు దాన్నందుకొని బజార్న పడ్డాడు.

రాజు వేగంగా నడుస్తున్నాడు. బుర్రనిండా ...చనలు. హైబీపీ.. లోబీపీ... ఒకటి... రెండు.. ...డు.. అస్సలు ఈ బీకాంగాళ్లంతా కామ్అయి ...రేంటి? డాట్ కామ్ అమెరికా...దబా దబా అప్పు ...పప్పు కూడు తింటే మజాగా ఉంటుందా? ...మీద అప్పు తడిసి మోపెడంత ఉంటుందా? ...నా...మనిషిని తగలేయడానికి పది మోపులు కావాలి! ఆంధ్రప్రదేశ్‌ని తగలెయ్యడానికి వరల్డ్‌బ్యాంకు 50వేల కోట్లు....చలికి కోటు వెచ్చగా ఉంటుంది.

ఛ...వెధవ ఆలోచన్లు ముందు ఇపుడు తాను చేయబోయే పని బావుంటుందా? ఎవరికి? ఇదో ప్రశ్న...తనకేనా? మనిషి...గోళీలు...మింగేది తాను కాదు..గోళీలు..గోళీ..ఒక్కసారే మూడు గోళీలు...ఫిఫ్టీ ఎంజీ ఇంటూ త్రీ...అబ్బో...పల్స్‌డౌన్...చెమట్లు...ఉక్కిరిబిక్కిరి...శ్వాస ఆడదు కాబోలు...అంతే! నిండా మునిగిన వానికి ముప్పై అయినా...మూడంకైనా ఒక్కటే. తన నాన్న ..కాదు..టీచర్ వెంకటేశ్వర్లు గారు రిటైర్ కావడానికి ఆర్నెల్ల ముందే హఠాన్మరణం...హైబీపీ...హైటెక్ అప్పులూ...లోటెక్ బికాం..అప్పాయింట్‌మెంట్ ఆన్ డిసీజ్డ్ ఎంప్లాయిస్ కోటా..అంటారా..కారుణ్య నియామకం...కరుణలేని ప్రభువా..మమ్మల్ని కాచి వడబోసి కనికరించవేమయ్యా...?

ఇల్లు దగ్గరపడుతోంది..అడుగులు తడబడుతున్నాయి..లోపల్నించి ఎలాంటి శబ్దమూ రావడంలేదే..తన చెవులు పనిచెయ్యడంలేదా? చేతిలోని టాబ్లెట్లను గట్టిగా పట్టుకొన్నాను. ఒకటి..రెండు..మూడు..ఒక్కసారే అంతే..బికాం శాపానికి మంగళం..

రాజు తలుపు నెమ్మదిగా తీశాడు..లోపల.. నాన్న మంచంమీద పెద్దగా నవ్వుతూ అమ్మతో ఏదో జోక్ వేస్తున్నాడు. అమ్మ నిండుగా నవ్వుతోంది. ఇంటినిండా ట్యూబ్‌లైట్ వెలుతురు కాంతి.

"రా..రా.. పిచ్చిసన్నాసి..అంత కంగారు పడితే ఎట్లారా?" అమ్మ ఆప్యాయంగా తలనిమిరింది. నాన్న నిండుగా నవ్వుతున్నాడు. తన శరీరమంతా ఆవిర్లు..సెగలు..పొగలు..తలపేలిపోతున్నట్లు..కళ్లమ్మటి వెచ్చటి కన్నీళ్లు ఉబికి మరీ ధారగా కారుతున్నాయి.

"ఒరే రాజూ...నాకేం కాలేదు లేరా..ఏదో కళ్లు తిరిగాయంతే! నువ్వు అలా మథనపడడం, బాధపడడం నాకేం బాగాలేదురా..వయస్సుమీరి పోయింది. అంత త్వరగా నాకేం చావురాదురా! నీకు పిల్లలు పుడితే 'తాతా' అని పిలిపించుకోవాలి కదరా...!

రాజు గొంతుకేదో అడ్డం పడ్డట్టయింది. రెండు రోజుల క్రితమే సర్వీసు రూల్స్, పెన్షన్లు, గ్రాట్యుటీ..అప్పుల గురించీ, తన నిరుద్యోగ పర్వం గురించీ తామిద్దరూ చాలా వివరంగా మాట్లాడుకున్నారు.

"ఒరే పిచ్చికన్నా నేనిపుడుగానీ టకీమని గుండాగి ఛస్తే నీకు ఉద్యోగం రావచ్చు. ఆహా..నేను చావాలని కాదు. సహజం.. నేనంటే ఆ కాలంలో ఏదో ఇట్లా ఉద్యోగంలో చేరిపోయాను. మన బాబు గారూ..బ్యాంకుగారి ధర్మమా అని అవి కాస్తా అందని పండ్లయిపోయాయి. బాగానే ఉంది.. మరి నీవంటి సవాలక్ష నిరుద్యోగుల తండ్రులందరూ ఉద్యోగస్తులూ..ఉపాధ్యాయులు కాదు గదా! ఉద్యోగం కోరడం మీ హక్కు.. తప్పకుండా దాన్ని కల్పించడం ప్రభుత్వం బాధ్యత.. దీనికి దగ్గర దారులూ..షార్ట్‌కట్స్ ఉండవురా.. ఆ హక్కును దెబ్బలాడి సాధించుకోవాలంతే! మరో విషయం ఈ 'వ్యవహారం' ఇలాగే కొనసాగితే- పెన్షనర్లకు ఎలాగూ డిఏ ఎగవేశారు. అపుడు గ్రాట్యుటీ, పెన్షను కూడా ఇవ్వకపోవచ్చు. విడతల వారీగా బాండ్లో, పోస్టుడేటెడ్ చెక్కులో చేతిలో పెట్టవచ్చు. రాయితీలు కుదించవచ్చు. ఇంకా ఏ అరాచకమైనా చేయవచ్చు...దాని గురించి చింతపడి చావడం కన్నా ఎదిరించడం మేలు"

రాజుకు నాన్న మాటల్లో ఉపాధ్యాయుడి కన్నా సమస్యలనెదిరించి పోరాడే వీరుడు ఎక్కువగా కనిపించాడు.

◆

పేటెంట్లపై సమగ్ర వివరణ

నేటి ప్రపంచంలో 'పేటెంట్లు' అనే పదం అందరినీ ప్రభావితం చేస్తోంది. మనం అనాదిగా ఉపయోగిస్తున్న పసుపు, వేపపై హక్కులను ఎవరో పొందుతారు. దానిపై పరిశోధనలు జరిపి వ్యాపారం చేసుకుంటారు. మన పంజాబ్‌లో పండే బాసుమతి బియ్యంపై ఏదో బహుళజాతి సంస్థ పరిశోధనలు జరిపి పేటెంట్ హక్కులు పొందుతుంది. ఈ హక్కులు రిజిస్టర్ చేసుకోవడం వల్ల వందల సంవత్సరాలుగా వాటిని ఉపయోగిస్తున్న రైతుల విత్తనాలు నిల్వచేసుకునే హక్కు ప్రమాదంలో పడుతుంది. సామాన్య పౌరుడి ఆహారపు హక్కు, ఔషధపు హక్కు ప్రమాదంలో పడుతుంది. అమెరికా తదితర పలు అభివృద్ధి చెందిన దేశాలు వాటిపై పరిశోధనలు జరిపి లాభాల పంట పండించుకుంటాయి. చివరకు మనపై, మన చుట్టూ తిరిగే జంతువులపై, మన పెరట్లో ఉండే మొక్కలపై కూడా మనం పట్టుకోల్పోతాం. వాటన్నింటిపై ఏదో ఒక కంపెనీ హక్కులు పొంది ఉంటుంది. ఈ మేధోహక్కుల ఒప్పందం పేరుతో సంపన్న దేశాలు, అక్కడ గల పెద్ద పెద్ద కంపెనీలు బడుగు దేశాలను ఎన్ని విధాల దోపిడీ చేస్తున్నాయో పేటెంట్లు – కట్టు కథలు – వాస్తవాలు అనే ఈ పుస్తకం వివరిస్తుంది.

ప్రముఖ పర్యావరణ ఉద్యమ నాయకురాలు వందనశివ ఈ పుస్తకాన్ని ఆంగ్లంలో రచించారు. ప్రజాశక్తి బుక్‌హౌస్ దీన్ని తెలుగులో అనువదించి ప్రచురించారు.

యూరప్‌లో ఆరవ శతాబ్దంలో ప్రారంభమైన ప్రాచీన పేటెంట్ల నుండి నేటి ఆధునిక కాలంలో అమెరికా తదితర సంపన్న దేశాలు ఈ పేరుతో సాగిస్తున్న దోపిడీ వరకు వందన శివ ఈ పుస్తకంలో చక్కగా వివరించారు. ఈ మేధోపర హక్కుల వల్ల వర్ధమాన దేశాలకు పొంచి వున్న ముప్పును, దాన్ని ఎదుర్కోవలసిన అవసరాన్ని కూడా విపులంగా పేర్కొన్నారు. 1980వ దశకం వరకు పేటెంట్లపై పెద్దగా ప్రచారం జరగలేదు. సాధారణ పౌరుడికి వాటి గురించి అసలు తెలియనే తెలియదు. అప్పట్లో కొత్త విషయాలను అవి కనుగొన్న వారు వాటిని తమ మేధో హక్కులుగా రిజిస్టర్ చేసుకునే వారు. కొన్ని ప్రభుత్వ సంస్థలు, కొందరు నిపుణులు మాత్రమే పేటెంట్ల గురించి ఆలోచించేవారు. పట్టించుకునే వారు. ఇతరు లెవ్వరికీ వాటి గురించి పట్టింపే ఉండేది కాదు. అయితే ప్రస్తుతం 'ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ)కు పూర్వరూపమైన 'గాట్' ఒప్పందంలో వాటిని చేర్చడం, అమెరికా తన దేశంలో మేధోపరమైన హక్కులను ప్రవేశ పెట్టడంతో ఇవి ప్రపంచ వ్యాప్తంగా సామాన్య మానవుడి జీవితంలో చొరబడ్డాయి. పేటెంట్ల వల్ల ఔషధ రంగంలో వస్తున్న, వచ్చిన పెను మార్పులు, దీనివల్ల భారీగా లాభపడుతున్న బహుళజాతి కంపెనీలు, మందుల ధరలకు రెక్కలు వచ్చి విలవిల్లాడుతున్న సామాన్యుడి స్థితి గురించి వందనశివ తన పుస్తకంలో చక్కగా వివరించారు. అనేక దేశాలు, పలు బహుళజాతి కంపెనీలు అధిక లాభాలు తెచ్చిపెట్టే 'పేటెంట్ల' వేటలో పడ్డవైనం, దాని పర్యవసానం గురించి చెప్పారు.

ఏదైనా చేయగలమనే సంపన్న దేశాల దురహంకార పూరిత వైఖరిని ఇందులో ఎత్తి చూపారు. ఉదాహరణకు వేపచెట్టు అనేక వేల సంవత్సరాలుగా భారతీయ వైద్య విధానాల్లో గొప్ప ఔషధ మొక్కగా భాసిస్తోంది. ఇది గొప్ప క్రిమిసంహారకంగా ఇక్కడి రైతులకు, వైద్యులకు, సామాన్యులకు తెలుసు. అయితే తాజాగా ఒక పాశ్చాత్య సంస్థ వేపచెట్టుపై పేటెంట్ పొందడం భారతీయులను కలచివేస్తోంది. పూర్వం నుండి దాన్ని పెంచుకుంటూ ఉపయోగించుకుంటున్న భారతీయులకు ఇకపై వేప పరిశోధనలపై హక్కుండదు. ఇటువంటి వాటిని మేధోసంపత్తి హక్కులుగా కంటే మేధోసంపత్తి చౌర్యం అంటేనే బాగుంటుంది. ఇటువంటి దోపిడీని అరికట్టడానికి, తృతీయ ప్రపంచ దేశాల సమిష్టి ఆవిష్కరణలు రూపొందించాల్సిన అవసరాన్ని వందనశివ నొక్కి చెప్పారు.

పేటెంట్లు
కట్టు కథలు - వాస్తవాలు
రచన : వందనశివ; **వెల :** రూ. 40/-; **ప్రతులకు :** ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు

ఈ పేంటెంట్లు ప్రస్తుతం అమెరికాకు పెద్ద సంపదగా మారాయి. ప్రపంచంలోని అన్నింటిపై పేటెంట్లు పొందడం, వాటిని అమ్మకోవడం ద్వారా భారీగా సంపదలు పోగేసుకోవడం అక్కడి కంపెనీలకు నిత్యకృత్యంగా మారింది. దీనికి ఉదాహరణ 1947లో అమెరికా దేశపు ఎగుమతుల్లో 10 శాతంగా ఉన్న పేటెంట్లు 1994 నాటికి 50 శాతం పెరగడాన్ని చూపించారు. ఒక రకంగా మేధోసంపత్తి హక్కులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఎలా అదుపు చేస్తున్నాయో వివరించారు.

విజ్ఞానం విశ్వవ్యాప్తం కాకుండా, జీవవైవిధ్యాన్ని కొనసాగనివ్వకుండా, పర్యావరణానికి, జీవావరణానికి ముప్పుగా పరిణమిస్తున్న పేటెంట్ల మాయా జాలం నుండి బయటపడాల్సిన అవసరం గురించి కూడా వివరించారు. దీనివల్ల కొలది సంవత్సరాల్లో భయంకరంగా పెరగబోయే ఔషధాల, వ్యవసాయ విత్తనాల ధరల గురించి, దానివల్ల వర్ధమాన దేశాలు ఎదుర్కోబోయే కష్టాల గురించి కూడా వివరించారు.

అందుకే భారతదేశం వంటి వర్ధమాన దేశాల్లోని రాజకీయ ఆర్థిక, సాంకేతిక వ్యవస్థలు చౌర్యం కాకుండా కాపాడుకోవాలని వందనశివ పిలుపునిచ్చారు. మన వ్యవస్థలు చౌర్యానికి అనుకూలంగా తయారైతే సంపన్న దేశాల ధనదాహానికి బలికాక తప్పదని, వేప, పసుపు మాత్రమే గాకుండా సమస్త ప్రకృతి సంపదలపై మన హక్కు కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని పేర్కొన్నారు. మొత్తం మీద పేటెంట్ల పేరుతో సంపన్న దేశాలు, బహుళజాతి సంస్థలు కలిసి వర్ధమాన దేశాల సంపదను ఎలా కొల్లగొడుతున్నాయో, ఎన్ని కుట్రలు పన్నుతున్నాయో వందనశివ తన పుస్తకంలో సోదాహరణంగా వివరించారు.

- ఇ.వి.బాలాజీ

స్వీకారం

నిజాంరాజు అధికారం అంతమైన రోజు
రచన: నందనం కృపాకర్, **వెల :** రూ. 30/-, **ప్రతులకు :** ఆర్యసమాజ మందిర్, హైదరాబాద్; సాహిత్యనికేతన్, బర్కత్‌పుర, హైదరాబాద్, విశాలాంధ్ర అన్ని బ్రాంచీలు; కరుణాకర్, సి-3-472, హుడాకాలనీ, హైదరాబాద్. నందనం కృపాకర్, వైస్‌ప్రిన్సిపాల్, సెయింట్ పీటర్స్ హైస్కూల్, హన్మకొండ.



భాషా కళ్యాణం
సంకలనం, తెలుగుసేత : జంగా గోపాల్; **వెల :** రూ. 50/-, **ప్రతులకు :** జంగా గోపాల్, పోస్ట్‌బాక్స్ నెం. 14, తాడేపల్లిగూడెం-534101



కష్టజీవి
రచన : పి.వి.ఆర్.కుమార్
వెల : రూ. 10/-, **ప్రతులకు :** పి.వి.ఆర్.స్వామి... అధ్యక్షుడు. గౌతమీ నవ్యసాహితి, చర్ల, ఖమ...

వానలకోసం ఎదురు చూడటం పరిపాటయింది. ఆకాశాన్ని నమ్మి వట్టి దుక్కుల్లోనే విత్తనాలు వేశారు. పంటలు అందడం లేదు. తన భర్తకు తోడుగా తన వంతు సహకారాన్ని అందిస్తూ, అంతే శ్రమ చేయడంలో ఆమెకు ఆమే సాటి. భర్త గూటవ (కార్లనాగలి) దున్నుతున్నాడు. కాలికి ఇనుపముక్క కొద్దిగా తగిలింది. తమకుతెలిసిన నాటువైద్యంతో గాయంపై కట్టు కట్టారు. కొన్ని రోజుల తర్వాత గాయం మానింది. నెల రోజుల తర్వాత గాయం లోపల కండరాలు కుళ్ళిపోయాయి. విధిలేని పరిస్థితుల్లో నలభై కిలోమీటర్ల దూరంలో గల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళింది. అక్కడ అంతంత మాత్రంగా వారం రోజులు వైద్యం చేశారు. ఇక మా స్థాయి దాటి పోయింది. 'రూయా'కు తరలించమన్నారు. చేతిలో చిల్లిగవ్వ లేదు. నాలుగు మేక పిల్లలను అమ్మి నాలుగు వేలు తెచ్చుకొంది. అతికష్టంపైన రూయాకు తీసుకెళ్ళింది. అక్కడ డాక్టర్లు ఆయన కాలు తొలగించారు. అది చూసిన ఆమె బోరున విలపించింది. కాలు తీసినా పర్వాలేదు. నా భర్త ప్రాణం ఉంటే చాలు అని తనకు తానుగా ఓదార్చుకుంది. తన భర్త పడే బాధను భరించలేకపోతోంది. ఇంత దుఃఖంలో కూడా భర్తను ఓదారుస్తోంది. అలా పది రోజులు గడిచాయి. అతని చివరి గడియలు వచ్చాయి. తన భార్యను దగ్గరకు పిలిచాడు. "నేను చనిపోతున్నా. బిడ్డలను జాగ్రత్తగా చూసుకో. పెద్దోన్ని ఏమీ అనొద్దు. వానికి ఎప్పుడూ బాధలే. అయప్పకు ఎదురు చెప్పద్దు". అంటూ తన మనసారా భార్య చేతులు పట్టుకున్నాడు. ఒక్కసారిగా అతని ప్రాణం గాలిలో కలిసిపోయింది. ఆమె దుఃఖాన్ని ఆపడానికి ఎవరి తరమూ కాలేదు. అందరినీ ప్రాధేయపడింది. ఏదో ఒక లాగున తన భర్త శవాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చింది. పల్లె ఇంకా రెండు కిలోమీటర్లు ఉంది. కాలిబాట తప్ప వేరే మార్గం లేదు. శవాన్ని అక్కడే ఉంచి రోదిస్తూ పల్లెకు చేరింది. జరిగిన కథ వివరించింది. పల్లె వాసులు ఆ శవాన్ని భుజాలపై మోసుకొచ్చి ఇంటికి చేర్చారు. అందరూ గుమిగూడారు. పల్లె రోధిస్తోంది. పల్లె గుండె పగిలింది. అందరినోటా ఒకటే మాట. 'పల్లెకు పెద్ద దిక్కు పోయింది. ఇక మాకు సలహాలు చెప్పే వారు ఎవరు?' అవును అతనొక్కడే ఆ ఊళ్ళో చదువుకున్న వాడు. ఐదో తరగతి చదువుకున్నాడు. అదే అక్కడపెద్ద చదువు. ఎవరికైనా రోగాలు వస్తే నాటుమందులు ఇస్తాడు. పాములు కరిస్తే మందులు, మంత్రాలు వేస్తాడు. పండుగ రోజుల్లో భారతం, రామాయణం చెప్తాడు. కోలాటం, భజనలు వేయిస్తాడు. తగాదాలు వస్తే సలహాలు చెప్పేది అతడే అంటూ పల్లె రోదిస్తుంటే చుట్టూ ఉన్న అడవి తల్లి గుండెల్లో అగ్గిమండింది. రోజులు, నెలలు గడిచాయి. రెండేళ్ళయింది. ఈ ఏడాది మళ్ళీ ఆమె

ఎందరినో బతిమాలి పొలంలో విత్తనాలు వేసింది. కానీ అరకొర వర్షాలతో విత్తనాలు పలుచగా మొలకెత్తాయి. పంటచేతికొచ్చే నమ్మకం లేదు. అందుకే ఆమె దిగాలుగా కూలబడింది. తనకు తెలీకుండానే కళ్ళనుండి నీటి ధార ప్రవహిస్తోంది. ఆమె బాధను చూచి చెట్టు చల్లగాలి వీచింది. ఆమె మళ్ళీ తేరుకొంది. అప్పులోళ్ళు అనే మాటలు ఆమె గుండెల్లో రగులుతున్నాయి. ఏమీ చేయలేని స్థితి. ఇప్పుడు ఆమెకు తోడు ఎవ్వరూ లేరు. పగలంతా సీతాఫలం చెట్టు ఆమెకు తోడుగా ఉంటూ కాలం గడుపుతోంది. చీకటి పడగానే తన ఇంటికి చేరుతుంది. ఇదీ ఆమె దిన చర్య. తన బాధలను అక్కడే పంచుకొంటుంది. ఆమె బాధను చూచి ఒక్క పండు అయినా ఇవ్వాలని ఆ చెట్టు కలలు కంటోంది. కానీ ఆ సామర్థ్యాన్ని కోల్పోయింది.

ఆమె కొడుకులు బతుకు తెరువుకై దూరప్రాంతాలకు వెళ్ళిపోయారు. ఏడాదికి రెండుమూడుసార్లు మాత్రమే పల్లెకు వెళ్తారు. "నాన్నా! నేను ఎలా ఉన్నా పర్వాలేదు. పిల్లలు జాగ్రత్త. వాళ్లను బాగా చూసుకోండి" అంటూ ఆ తల్లి బరువెక్కిన గుండెతో తన బిడ్డలకు నీతి బోధిస్తుంది. అక్కడ ఆ అమ్మదొక్కటే దీనగాథ అనుకుంటే పొరపాటే. ఇలాంటి తల్లులు ఆ ఊళ్లో 40 మందికి పైగా ఉన్నారు. బిడ్డలు వలస వెళితే పల్లెకు కాపలాగా వృద్ధ మహిళలు ఉంటున్నారు. అది 'అనంత' జిల్లాలోని నంబులపూలకుంట లోని నాగంవారి పల్లె కథ. చుట్టూ కొండలు, నాగరిక ప్రపంచంలకి అడుగు పెట్టాలంటే పది కిలోమీటర్లు నడవాల్సిందే. పల్లె కన్నబిడ్డలు కరువుతో వలస పోయారు. ఒకప్పుడు పల్లె పచ్చని పొలాలతో కళకళలాడేది. కానీ నేడు నేలతల్లి నోళ్ళు తెరిచి నోటి చుక్కకై ఎదురు చూస్తోంది. గుబురు పొదలతో నిండిన అడవి తల్లి నేడు మోడుబారిపోయింది. తనను నమ్ముకుని బతికిన అడవి బిడ్డల జాడే తనకు కనబడటం లేదు. దీంతో తన బిడ్డల రాకకోసం ఎదురు చూస్తూ అడవితల్లి రోదిస్తోంది. వలసలు వెళ్ళిన బిడ్డల రాకకోసం వృద్ధులు కాటికి కాలుచాచి ఎదురు చూస్తున్నారు. ఏ తల్లిని కదిలించినా "బిడ్డల కోసం ఎదురు చూసి కళ్ళు కాయలు కాస్తున్నాయి" అంటారు. చరమ దశలో బిడ్డలు తోడు లేకపోయినా అమ్మ(ల)కు తోడుగా 'కరువు' ఉంది. "ఈ దేవుడు ఎప్పుడు కరుణిస్తాడో వానలు ఎప్పుడు కురుస్తాయో" అంటూ నిందిస్తూ ఉంటారు. ప్రకృతిని నిందిస్తారే తప్ప వారు ప్రభుత్వాన్ని నిందించరు. ఎందుకంటే ఏ ప్రభుత్వ అధికారినీ వారు చూడలేదు. ఇది ప్రజాస్వామ్యమని, మనల్ని పాలించడానికి ప్రభుత్వం ఉందని వారికి తెలియకపోవడమే ఇందుకు కారణం. రికార్డుల్లో పల్లె పేరు ఉంది. కానీ ఏ అధికారీ ఆ పల్లె ముఖం చూడలేదు. బిడ్డలు వలసపోవడంతో పల్లె బీడువారి పోయింది. ◆

దేశమంటే...

కొండబాబు

టెర్రరిస్ట్ పరుగెత్తుతున్నాడు. పోలీసు అధికారి అతన్ని పట్టుకోవడానికి వెంటబడ్డాడు. దుండగుడు అకస్మాత్తుగా ఒక ప్రార్థనా మందిరంలోకి దూరాడు. పోలీసు అధికారీ ప్రవేశించబోయాడు. వెంటనే అక్కడ ప్రార్థన జరుపుతున్న వారు అతన్ని అడ్డుకొన్నారు. చెప్పులిడిచి రమ్మన్నారు. కానీ అధికారి అది ఖాతరు చేయలేదు. ఐదారు సార్లు అతను అలాగే రాబోవటమూ, వారు అడ్డుకోవడమూ జరిగాయి. ఈలోగా దుండగుడు పరారయ్యాడు. కట్‌చేస్తే...

ఇంటరాగేషన్ సెల్‌లో....

"ఈ దేశం ఏం చేసిందనిరా, మీరు ఇక్కడ టెర్రరిజానికి పాల్పడుతున్నారు? ఆగ్రహంగా అరిచాడు అధికారి. "సార్... టెర్రరిస్టులూ మా మతమే అయినంత మాత్రాన వాళ్ళనూ, మమ్మలనూ కలిపి మాట్లాడడం బాలేదు సార్" నిందితుల్లో ఒకడు అన్నాడు.

"అయినా మీ దేశం మీకు పంచిచ్చాక... ఇంకా ఇక్కడెందుకున్నార్రా?" అధికారి మళ్ళీ అరిచాడు.

"సార్... అన్యాయంగా మాట్లాడుతున్నారు. ఈ దేశం మాదీసార్. మేము ఈ దేశస్తులం. ఇక్కడే పుట్టాం... ఇక్కడే బతుకుతుకుతున్నాం ఇక్కడే ఛస్తాం.."

"ఈ దేశం మీదెట్ల అవుతుందిరా? ఇక్కడ మీ పుణ్యక్షేత్రమేమైనా ఉందా? మీ మత ప్రవక్తెవరైనా పుట్టాడా?"

"అన్యాయంగా మాట్లాడుతున్నారు సార్... ఇది మా దేశం... మేం ఈ దేశస్తులమే సార్..." అన్నాడు అతగాడు 'డిఫెన్స్'లో పడిపోతున్నట్లు.

☆ ☆ ☆

ఈ సీను ఎక్కడో చూసినట్లు అనిపిస్తోంది కదూ! ఈ రెండు వరుస సన్నివేశాలూ.. ఇటీవల వివాదాస్పదమైన ఒక సినిమాలోనివి. సినిమా వివాదం జోలికి మన శీర్షిక వెళ్ళడం లేదు. కొన్ని పలుకుబడులను చర్చించుకోవడానికే ఆ సన్నివేశాలను గుర్తు చేయడం జరిగింది. సినిమా సన్నివేశంలో లాంటి పదాలు..., పలుకుబడులు... భావనలు..., ఆ భావనలకు సంబంధించిన వ్యాఖ్యానాలను ఒక గ్రూపు భావజాలమున్న సంస్థలు ప్రచారంలో పెడుతున్నాయి. దీంతో సమాజంలోనూ తెలిసీ తెలియకా అక్కడక్కడా అంటున్నారు. ఇలాంటి విరివిగా వాడే 'దేశభక్తియుత' పదాలను ఎలా అర్థం చేసుకోవాలనే దాని గురించి మన చర్చ.

మతాన్ని, దేశాన్ని కలగలిపి మాట్లాడటం అసంబద్ధం... అశాస్త్రీయం. మతాన్ని, జాతిని కలపడమూ అంతే. నూటిగా చెప్పుకోవాలంటే మతం ఒక నమ్మకము.

జాతి అంటే ఒకే భాష, తిండీ, బట్టా, నివాసం వంటి ఒకే తరహా జీవన విధానమూ. దేశం అంటే వీటన్నింటికీ మించి విస్తృతమయినది. ఒక భూభాగము, అందులోని ప్రజానీకమూనూ. దేశమంటే మట్టి (కేవలం భూభాగం) కాదోయ్, దేశమంటే మనుషులోయ్ (మనుషులు కూడా ఉన్న దానినే) అన్న గురజాడ వ్యాఖ్యకు అర్థం ఇదే. అంటే ఒక దేశంలో వేర్వేరు జాతులు, వేర్వేరు మతాలు ఉండొచ్చు. ఉంటాయనీ మనకు తెలుసు. దీన్నిబట్టి మతమే దేశం కాదు. దేశమే మతం కాదు. జాతి మతం కాదు. కాదు. మతం జాతి కాదు.

మత ప్రాతిపదికపై దేశాలున్నాయి కదా అనే వాదనా ఉంది. అలా ఉన్నా అవి చాలా తక్కువ. ఆ 'భావన', ఆ 'ప్రాతిపదిక' కారణంగానే అవి వెనకబడి ఉన్నాయి. ఇదిలా ఉంచితే... మతం దేశాలను కలిపి ఉంచదు. ఒకే మతం ప్రాతిపదికగా ఏర్పడిన దేశమూ, రెండు దేశాలుగా విడిపోయిన ఘటనలున్నాయి. ఒకేమతం గల వేర్వేరు దేశాలుంటాయి కానీ, అవన్నీ ఒకే దేశంగా ఎందుకు లేవు? అనేది ఇక్కడ ఆలోచించాలి. మత ప్రాతిపదికన దేశాన్ని చూడటం గానీ, మతాన్ని జాతికి అన్వయించడం గానీ భూస్వామ్య వికృతరూపమైన ఫాసిజానికి ప్రతిరూపం.

దీన్నిబట్టి 'ఏ మతమైతే ఎక్కువగా ఉందో... ఆ మతం వారిదే ఆ దేశం' అని వాదించే పలుకుబడులు అర్థం లేనివని రూఢీ అవుతోంది. పాశ్చాత్యుల్లో ఎక్కువ మంది ఒకే మతాన్ని అనుసరిస్తారు కానీ అమెరికాతో సహా ఎక్కడా మతప్రాతిపదిక లేనే లేదు. ఒక మతాన్ని ఒక దేశంగా, ఒక దేశస్తులందరినీ ఒకే జాతిగా చూడాలనుకుంటే కుదరదు. వారి 'సొంతదనం' సహించదు. ఆత్మగౌరవం అనే దాంట్లో సొంతదనమే ఉంది. ఎవరికి వారు తమ ప్రత్యేకతలను (మనుషులకయితే వ్యక్తిత్వాలు) కాపాడుకుంటూనే కలిసి ఉండటమే ఐక్యతంటే. అలా ఉండేదే దేశమంటే. మనదేశం అలాంటిదే. "భిన్నత్వం (వేర్వేరు జాతులు, భాషలు, మతాలు)లో ఏకత్వం (ఒకేదేశం)... ఏకత్వం (భారతీయులనే ఒకే భావన)లో భిన్నత్వం (సొంతదనం)" అంటే విశాల విస్తృతార్థం అదే.

కాబట్టి సినిమాల్లో అయినా, బయట అయినా మోకాలికి బోడిగుండుకూ ముడిపెట్టే (సినిమా సన్నివేశంలో పోలీసు అధికారి లాగా) మాట్లాడే మాటలను మనం మట్టుబెట్టాల్సిందే.. అప్పుడే విశాల స్పృహతో మన దేశం, మన ప్రజ మనగలుగుతాయి. ◆

పాఠక స్పందన

విజ్ఞానదాయకంగాసాగిన రైళ్ళు

జనవరి 19వ తేదీ ఆదివారం అనుబంధంలోని కవర్ స్టోరీ 'వచ్చేస్తున్నాయ్ సూపర్‌ఫాస్ట్ రైళ్ళు' విజ్ఞానదాయకంగా సాగింది. జర్మనీ, చైనాలు హైస్పీడ్‌తో నడిచే మెగలెవ్ రైలును ప్రారంభించటం ఒక అద్భుతంగా పేర్కొనవచ్చు. దీనిని రూపొందించి విజయవంతంగా ప్రయోగించిన జర్మనీ శాస్త్రవేత్తలు అభినందనీయులు. పట్టాలపై రైలు చప్పుళ్ళు మొదలైన దగ్గర నుండి మెగలెవ్ రైలు నిర్మాణ దశ, అది పనిచేసే విధానం తదితర విషయాలను ఈవ్యాసం లోతుగా చర్చించింది. మన దేశంలో 1873కు చెందిన పురాతన రైలును ఇప్పటికీ నడపడం ఆశ్చర్యానందాలకు లోను చేసింది.

– మంకు శ్రీను, కొవ్వూరు, ప.గో.జిల్లా

'ఆరోగ్యం' అద్భుతం

19వ తేదీ సంచికలో ఆరోగ్యం శీర్షిక ద్వారా ఆరోగ్య సంబంధ విషయాలను చక్కగా తెలుసుకోగలుగుతున్నాము. కవర్ స్టోరీ చాలా బాగుంది. టూరిస్ట్ గైడ్ అనేక చక్కని విషయాలను తెలియజేస్తోంది. కార్టూన్ కదంబం రాజకీయ నాయకులపై ఛలోక్తులు, చురకలు విసురుతోంది.

– అమ్మిన బాలరాజు, లక్ష్మీపురం, ఖమ్మం

అలరించిన పల్లెసుద్దులు

జనవరి 19వ తేదీ సంచికలో కళాసాహితి శీర్షికన ప్రచురించిన పల్లెసుద్దులు పల్లె ప్రాంతాలకు సరిహద్దులుగా వారి కళా సాంస్కృతిక ప్రక్రియగా మిగిలిపోవడం ఆనందాన్నిచ్చింది.

– మేడూరి సత్యనారాయణ, తిరువూరు కృష్ణాజిల్లా